# చట్టపరంగా న్యాయం : ఎస్పీ

**: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 81 ఫిర్యాదులు.**



**కర్నూలు, ఆగస్టు 11, ప్రభాతవార్త :** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 81 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , సీఐలు పాల్గొన్నారు.


# కర్నూలు | నంద్యాల వార్త

12 ఆగస్టు 2025 మంగళవారం పేజీలు 4


# నకిలీ..దందా..!?

**: మూడు పూలు ఆరుకాయలుగా వ్యాపారం.**
**: నకిలీ బ్రాండ్లతో..నిలువు దోపిడీ.**
**: దాడులు నిర్వహించడంలో అధికారులు విఫలం..?**



**ఆదోని ఆగస్టు 11 ప్రభాతవార్త :** ప్రస్తుతం ఇంత టెక్నాలజీ ఉన్న యుగంలో కూడా కొన్ని బ్రాండెడ్ కంపెనీలకు తలదన్నే విధంగా నకిలీ బ్రాండ్లను తయారు చేసి ప్రజలను నిలువ దోపిడి చేస్తున్నారు. ప్రజలకు నిత్యం అవసరం పడే సర్ఫ్ పొడి. సోపులు. కొబ్బరి నూనె నకిలీ బీడీలు. నకిలీ సిగరెట్లు. మొదలగు కొన్ని నకిలీ వస్తువులు. కంపెనీలకు తలదొన్నే విధంగా అచ్చం అదేవిధంగా డీటోగా తయారుచేసి కంపెనీలు విక్రయించే ధరలకే ఈ నకిలీ వస్తువులను విక్రయించి ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. డివిజన్ కేంద్రమైన ఆదోనిలో నకిలీ వస్తువుల విక్రాయం రోజురోజుకు పెరిగిపోతుంది. డివిజన్ హెడ్ క్వార్టర్ కావడంతో పొరుగు రాష్ట్రమైన తెలంగాణ నుంచి సర్ఫ్. సోప్. కొబ్బరినూనె మొదలగు నకిలీ వస్తువులను తెప్పిస్తున్నట్లు సమాచారం. నకిలీ బీడీలు ఆదోని పట్టణంలోనే..

• వివరాలు 2లో

# వైభవంగా.. శ్రీ రాఘవేంద్రస్వామి.. మధ్యారాధన వేడుకలు..!

- రాఘవ రాయలుకు విశేష పంచామృతాభిషేకం
- సువర్ణరథంపై ఊరేగిన ప్రహ్లాదరాయలు
- భక్తులతో శ్రీమఠం కిటకిట





**మంత్రాలయం, ఆగస్టు11, ప్రభాతవార్త,** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో స్వామివారి మధ్యారాధన వేడుకలు సోమవారం వైభవంగా జరిగాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీరు ్ల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించడం జరిగింది. శ్రీ రాఘవేంద్రస్వామి 354వ సప్త రాత్రోత్సవాల్లో భాగంగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. ఉదయం నుంచే స్వామివారికి సుప్రభాతసేవ, నిర్మల విసర్జనసేవ, రాయర పాదపూజ, పల్లకిసేవ, విశేష పంచామృతాభిషేకం, మహామంగళ హారతి తదితర పూజలు చేశారు. అనంతరం శ్రీ మఠం ప్రాకారంలో వేలమంది భక్తుల మధ్య స్వామివారికి సువర్ణ రతోత్సవం నిర్వహించారు. ప్రవచన మంటపంలో పండితులు చేసిన ప్రవచనాలు భక్తులను ఆకట్టుకున్నాయి. అదేవిధంగా సాయంత్రం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్‌లు శ్రీనివాసరావు, సురేష్ కోణాపూర్, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, అసిస్టెంట్ మేనేజర్ ఐపీ నరసింహామూర్తి, పీఆర్ఓ వ్యాసరాజచారి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రైతులను ముంచేస్తున్న వర్షాలు..!

**రుద్రవరం, ఆగష్టు 11, ప్రభాతవార్తః** ప్రతి ఏడాది రైతులు ప్రకృతి వైపరీత్యాలతో తీవ్రంగా నష్టపోతున్నారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగుచేసిన పంటలు తీరా పండిచేతికి వచ్చే సమయంలో ఏదో ఒక రూపంలో పంట నష్టపోతున్నారు. రుద్రవరం మండలంలో మే నెలలో ముందస్తుగా సాగుచేసిన మినుము పంట కోతలు గత నాలుగు రోజుల నుంచి ప్రారంభమయా ్యయి. చిలకలూరు, చందలూరు, మంద లూరు, పేరూరు ఎర్రగుడి దిన్నె గ్రామాల్లో రైతులు ఏడాది ఖరీఫ్ సీజన్‌లో దాదాపు 2 వేలకు పైగా ఎకరాల్లో మినుము సాగుచేశారు. అడపదడఫా కురిసిన వర్షాలకు అరకొరగా పంటలు పండాయి. కొందరు రైతులు కోతలుకోసి గింజనులు అమ్ముకుంటున్నారు. మరికొంద మంది రైతులు మినుము పంటను రోడ్లపై అరపెట్టారు. ఆలస్యంగా కోత కోయని రైతులు మినుము పంట పొలాల్లోనే ఉండడంతో ఇటీవల కురిస్తున్న వర్షాలు పొలంలో నీరు చేరింది. దీంతో మినుము పంట కుళ్లిపోయే ప్రమాదం ఏర్పడింది. రైతులకు మూలిగే నక్కపై టెంకాయపడ్డట్టు పండిన పంటలు చేతికి వచ్చే సమయంలో ఇలా వర్షం కారణంగా పండిన పంట దెబ్బతినే అవకాశాలు ఉండడంతో రైతులు అందోళన చెందుతున్నారు.



# మండలాల్లో రెవెన్యూ గ్రీవెన్స్ నిర్వహణ..

**: రావాల గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం "పల్లెకు పోదాం" కార్యక్రమం**
**: ప్రజల్లో సానుకూల స్పందన : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, ఆగస్టు 11, ప్రభాతవార్త :** రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ప్రతి శుక్రవారం నిర్దేశించిన మండలంలో రెవెన్యూ గ్రీవెన్స్ నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ ఎస్ ద్వారా రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు ఎక్కువగా వస్తున్న నేపథ్యంలో వాటికి మండల స్థాయిలోనే పరిష్కారం చూపేందుకు ప్రతి శుక్రవారం నిర్దేశించిన ఒక మండలంలో రెవెన్యూ గ్రీవెన్స్ ను నిర్వహించనున్నట్లు తెలిపారు.. ఈ గ్రీవెన్స్ కు జాయింట్ కలెక్టర్, సంబంధిత ఆర్డీవో హాజరవుతారన్నారు.. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించడంతో పాటు ఇప్పటివరకు మండలాలలో వచ్చిన అర్జీలను ఏ విధంగా పరిష్కరించారు అని పరిశీలిస్తారని కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించి షెడ్యూల్ రూపొందించాలని కలెక్టర్ డీఆర్ఓ ను ఆదేశించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన ప్రతి అర్జీని తప్పకుండా ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..గత వారంలో వచ్చిన అర్జీలను ఆన్లైన్ లో ఎందుకు ఎంట్రీ చేయలేదని కలెక్టర్ వెల్దుర్తి, గూడూరు, కృష్ణగిరి మండలాల తహసిల్దార్ లను ప్రశ్నించారు. గురుకులాల జిల్లా కో ఆర్డినేటర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కి సంబంధించి వారి లాగిన్ లలో ఉన్న కొన్ని అర్జీలను ఇంకా చూడలేదని, ఎప్పటికప్పుడు అర్జీలను చూడాలని, ఈ అంశంలో నిర్లక్ష్యం వహించకూడదని కలెక్టర్ ఆదేశించారు.. గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం "పల్లెకు పోదాం" కార్యక్రమంజిల్లాలో గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం "పల్లెకు పోదాం" కార్యక్రమం త్వరలో నిర్వహించనున్నామని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం 83 మంది అధికారులను నియమించామని కలెక్టర్ తెలిపారు.. గ్రామాల్లో తాగునీరు, వైద్య ఆరోగ్యం, అంగన్వాడీ స్కూల్స్, హాస్టల్స్, హౌసింగ్, పారిశుద్ధం తదితర అంశాలపై అధికారులు తనిఖీ చేసి అందుకు సంబంధించిన నివేదికను పల్లెకి పోదాం పోర్టల్ లో పొందుపరచి, ఆ సమస్యలకు పరిష్కారం చూపే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాకపోకలు..బంద్..!

**ఆదోని రూరల్ ఆగస్టు 11 ప్రభాతవార్త.** ఆదివారం కురిసిన భారీ వర్షానికి కుంటలు చెరువులు ఏకమై మీరు వచ్చిన సంగతి విధితమే. అయితే మండల పరిధిలోని చిన్న హరివనం గ్రామ సమీపంలో వంక ఉండడంతో ఆదివారం కుడిసిన వర్షాలకు భారీగా నీళ్ల రావడంతో చిన్న హరివనం గ్రామం నుండి ఆదోని పట్టణానికి రాకపోకలు బంద్ అయ్యాయి



# ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపిన కర్నూలు ఎంపీ



**కర్నూలు ఆగస్టు 11 : ప్రభాతవార్త ప్రతినిధి :** ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసినందుకు కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంటులోని పీ.ఎం కార్యాలయం లో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ మరియు సహచర టిడిపి ఎంపీలతో ప్రధాన మంత్రిని కలిసిన కర్నూలు ఎంపీ నాగరాజు ఆయనకి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ కి సంబంధించిన పలు విషయాల పై ప్రధాని మోదీ తో చర్చించారు.






# ఏండ్లకు తరబడి.. ఓకే సీటు..!

**: పాతుకుపోతున్న శ్రీశైలం ఉద్యోగులు..?**
**: మూడు నెలల అంతర్గత బదీలీల నిబంధనలు పాటించేదేన్నడు..?**
**: విధుల మార్పుల్లో పారదర్శకత ఎక్కడ..?**



**శ్రీశైలంప్రాజెక్ట్, ఆగస్టు 11, ప్రబాతవార్త** పాలనలో పారదర్శకత, విధుల్లో జవాబు దారితనం, అక్రమాలకు తావులేకుండా, స్వలాభం అనే మాటకే చోటే లేకుండా ఉద్యోగుల విధుల పట్ల అప్రమత్తత ఉండాలనే సంకల్పంతో 2020వ సంవత్సరంలో అప్పటి దేవదాయశాఖ కమీషనర్ నిబందనలకు అణుగుణంగా, ఉద్యోగులందరికి వర్తించే విధంగా ఉత్వర్వులను విడుదల చేయడం జరిగింది. అప్పట్లో కొందరు ఉద్యోగుల టికేట్ల కుంభకోణం వెలుగు చూడడంతో శ్రీశైలక్షేత్రం ఉద్యోగుల అవీనీతి చిట్ట బట్టబయలైన సంఘటనలు కూడా ఉన్నాయి. అ కుంభకోణం అనంతరం శ్రీశైలదేవస్థానంలో ఉద్యోగులుగా ఉండే వారు ప్రతి ఒక్కరికి ప్రతి మూడు నెలలకు ఒకసారి అంతర్గత బదీలీలు వర్తింపజేసే విధంగా ఉత్తర్వులు విడుదల చేయడం జరిగింది. అప్పటి నుండి కొన్ని విబాగాల్లో పనిచేసే ఉద్యోగులకు మార్పులు చేయాలంటే మొక్కు బడిగానే క్షేత్రపాలనాధికారికి అది కాస్త అడ్డంకులు, అవరోదలతో కుంటుపడు తుండడం క్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది. కొందరు ఉద్యోగులు రాజాకీయ నాయకుల అండదండలతో ఎండ్ల తరబడి ఒకే సీట్లలో పాతుకుపోతూ ఉండడం గమనార ్హం. ఉద్యోగుల విధులు మార్పులు జరపపోతే పారదర్శకత లోపింస్తుదన్న విమర్శలు కూడా లేకపోలేదు. క్షేత్ర ఉద్యోగులుగా ఉండే కొందరు విధుల పట్ల అంకిత భావంతో పనిచేయాల్సి ఉండగా అదికాస్త పక్కనబెట్టుతూ తమకు స్వలాబం చేకూరే సీట్లను వదలకుండా పలుకబడిని ప్రయేగిసూ ్త నిబందలను బేఖాతార్ చేయడం ఎంత వరకు సమంజసం అని సహచర ఉధో ్యగుల నుండి గుసగుసలు వినబడుచు నా ్నయి. దేవదాయశాఖ ఉన్నాతాదికారి జారి చేసిన ఉత్తర్వులకు వీరు ఏమైన అతీతులా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. క్షేత్రంలోని కొందరు ఉద్యోగులు కొన్ని విబాగాల్లో ఆదాయ..? కలెక్షన్..? వనరులు చేకూరే సీట్లలో తిష్ట వేసుకుంటూ మూడు నెలల నిబందనల మార్పులకు తమ పేర్లు అంతర్గత బదీలీలకు రాకుండా పలుకుబడి ఉపయేగిసూ ్త ఉండడంపై విమర్శలు వేల్లువేత్తుతున్నాయి. కొందరు ఉద్యోగులు ఇప్పటికి కూడా మూడు నెలల అంతర్గత బదీలీల మార్పుల్లో రాకుండా నిబందనలకు మేము అతీతులము అన్న ఉద్యోగుల జాబితాను క్షేత్రపాలనాధికారి సేకరించి వారికి మార్పులు చేర్పులు జరిపితే పాలన అనేది పారదర్శకంగా ఉంటుందని సహచర ఉద్యోగులు కొరుతున్నారు.

# ఓవర్‌టేక్ చేసేముందు కాస్త అలోచించండి..!

**కోవెలకుంట్ల, ఆగష్టు11, ప్రభాతవార్త :**



వాహనాలు నడిపే ప్రతి వ్యక్తి ముందు పోతున్న వాహణానికి దాటాలని ఓవర్‌టేక్ చేస్తున్న సమయంలో కొన్ని సెకండ్లు అలోచించాలని సర్కిల్ ఇంస్పెక్టరు హనుమంతునాయక్ కోరారు. సోమవారము అయన విలేకర్లతో మాట్లాడుతూ ఇది కంప్యుటరు కాలమే కాదనము అయితే పరిగేతితేనే ముందుకు పోతాముకాని వాహణాన్ని ఓవర్‌టేక్ చేయు సమయంలో కొన్ని సెకండ్లు అలోచించితే మీకు మీ కుటుంబాలోని బార్యపిల్లలకు ఎంతో శ్రేయస్సు కరమని చెప్పారు.ఈ భూమిపై జన్మ పొందడానికి తల్లిగర్బములో 9 నెలలు అగుతున్నాము.పుట్టిన పిదప నడువడానికి 2సంవత్స రాలు అగుతున్నాము.స్కూలుకు వెల్లడానికి 3సంవత్సరాల పైబడి అగుతున్నాము,,ఓటుహక్కు పొందడానికి 18సంవత్స రాలు అగుతున్నాము.అలాగే ఉద్యోగం పొందడానిక 25 సంవత్సరాలు అగుతున్నాము.పెళ్లి కోసం 25నుండి 30సంవత్స లు వేచి ఉంటాము ఇలాంటిఎన్నో సందర్బాల్లో మనము వేచి చేస్తున్నాము. కాని వాహనాలు నడిపే సమయంలో కొన్ని సెకండ్లు ఎందుకు అగలేక పోయి ప్రాణాల మీదకు తెచ్చుకునిబార్య బిడ్డలను రోడ్డున పడవేస్తున్నామన్నారు. అలా ఓవర్‌టేక్ వల్ల కొన్ని సెకండ్లు అగిలేక పోవడముతోఅసుపత్రుల్లో గంటలు, రోజులు, వారాలు ,నెలలు, సంవత్స లు విదివక్రీకరిస్తే కోలుకోలేని పరిస్థితి వస్తుంది అదుఏ 30సెకండ్లు అగితే ఏమౌతుందని చెప్పారు. అ కొన్ని సెకండ్లు గడబిడ ఎంత భయంకమైన పరిమాణాలు ఎదుర్కొంటామో ఒక్క సారి అలోచించాలన్నారు. ముందు వెళ్లు వెళ్లు వారు వెల్లని మనము వెనుకాల హాయిగా వెళ్లుదామన్నారు. అందుకే సరైన వేగము దిశలో ట్రాపిక్ నియమాలను పాటిస్తూహెల్మెట్ వాడుతూ నడుపాలన్నారు. దాని వల్ల సురక్షితముగా గమ్యాన్ని చేరుతారని చెప్పారు. అందుకూ మీ కోసం మీ బార్య పిల్లలు కోసం ఇంటి వద్ద మీ కోసం చూసే కుటుంబ సభ్యులు ఎదురు చూస్తుంటారని మరువకండి

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటా..

**- ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**

**కొత్తపల్లె, ఆగష్టు 11, ప్రభాతవార్తః**



మండల కేంద్రమైన కొత్తపల్లెలో మృతిచెందిన కుటుంబాలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన కొత్తపల్లెలో సీతా గంగాధర్ యాదవ్, నూనె ఈశ్వరమ్మలు అనారోగ్యకారణంగా మృతిచెందిన సంఘటన తెలుసుకొని మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానన్నారు. ప్రభుత్వం నుంచి మృతుల కుటుంబాలకు వచ్చే సహాయ సహాకారాలు సాధ్యమైనంత త్వరగా తెప్పిస్తామన్నారు. మృతులకు నివాళ్లు అరి ్పంచిన వారిలో టిడిపి మండల కన్వీనర్ నారపురెడ్డి, క్లస్టర్ కో ఆర్డినేటర్ లింగస్వామి గౌడ్, నాగపల్లి సొసైటి ఛైర్మన్ నాగేశ్వర్‌రావు యాదవ్ కో క్లస్టర్ అమర్నాధ్ యాదవ్, టిడిపి నాయకులు మోహన్‌యాదవ్, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు నివాళ్లు అర్పించారు.

# నకిలీ..దందా..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** తయారు చేస్తున్నట్లు ఆరోపణ. సిగరెట్లను తెలంగాణ నుంచి తెప్పిస్తూ ఆదోని నీ అడ్డగా చేసుకొని నకిలీ వస్తువులను ఇక్కడ నుంచి డిస్పాచ్ చేస్తూ నకిలీ దందా జరిపించి కొందరు వ్యాపారస్తులు మూడు పూలు ఆరు కాయలుగా వారి వ్యాపారం కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆదోని మార్కెట్లో ప్రధానంగా కొన్ని కిరణా షాపుల్లో ఈ నకిలీ వస్తువులు తక్కువ ధరలకు విక్రయిస్తూ అసలైన బ్రాండెడ్ కంపెనీలను ప్రజలు నమ్మకుండా ఉండేందుకు నమ్మకం పోయేలా ఈ నకిలీ వస్తువులు విక్రయించి అమాయక ప్రజలను పిచ్చోళ్ళు చేస్తున్నారని ప్రజలకు విక్రయిస్తున్నారు. :దాడులు నిర్వహించడంలో అధికారులు విఫలం. నకిలీ వస్తువులు భారీ మొత్తంలో ఆదోనికి చేరుతూ ఆదోని నుండి పక్క మండలాలకు డిస్పాచ్ చేస్తూ నకిలీ దందా కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా నకిలీ వస్తువులకు ఎటువంటి టాక్స్ కానీ బిల్లులు కానీ ఉండవు అంత మొత్తంలో నకిలీ వస్తువులు పట్టణం చేరుతుంటే సంబంధిత అధికారులు మాత్రం ఇప్పటివరకు ఆదోని పట్టణంలో నకిలీ వస్తువులు విక్రయిస్తున్న షాపులపై దాడులు చేసిన నకిలీ వస్తువులను పట్టుకున్న దాఖలు లేవని ఇంత మొత్తంలో నకిలీ దండ వ్యవహారం నడుస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్న అధికారులు మాత్రం ఇప్పటివరకు ఒక్క నకిలీ వస్తువును పట్టుకోకపోవడంతో పలు అనుమానాలకి తావిస్తుంది. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు ఆదోని లో జరిగే నకిలీ తందాపై ప్రత్యేక దృష్టి సాధించి చర్యలు తీసుకోవాలని పుర ప్రజలు కోరుతున్నారు.

# పట్టణ పౌర సదుపాయాలకై ప్రజలు ఉద్యమించాలి

**ఆత్మకూరు, ఆగష్టు11, ప్రభాతవార్త :**



పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలు ఉద్యమానికి సిద్ధం కావాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి.ఏసురత్నం, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, సీనియర్ నాయకులు రజాక్‌లు అన్నారు. పట్టణంలోని హామాలి యూనియన్ కార్యాలయంలో సిపిఎం పార్టీ వాకిటిపేట శాఖ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటి గ్రేడ్ 3 మున్సిపాలిటి అయిన తర్వాత పొయ్యిలో నుండి పెన్నంలోకి పడినట్లుగా ప్రజల తీరు మారిందని అన్నారు. పట్టణంలో ఏ వీదిలోకి పోయినా చిన్న పాటి వర్షానికి రోడ్లు చేపల చెరువులను తలపిస్తున్నాయని అన్నారు. 24వార్డులో డ్రైనేజి సిస్టం లేక ప్రజలు పలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మున్సిపాలిటి అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల పైన బారాలు ఎలా వేయాలో ఎలా ముక్కుపిండి వసూలు చేయాలనే దానిపైన చూపిన శ్రద్ద మున్సిపాలిటిలో ప్రజలు సమస్యలపై లేదన్నారు. పట్టణంలో పెరుగుతున్న కాలనీలకు అనుగుణంగా సిమెంట్ రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ నాయకులు సద్దాంహుసెన్, జబివుల్లా, రహం, నూర్, రోషన్‌వలి, తదితరులు పాల్గోన్నారు.

# భాధిత కుటుంబానికి చెక్కు అందజేసిన బ్యాంక్ మేనేజర్

**నందికొట్కూరు, ఆగష్టు 11, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామానికి చెందిన ఎస్.నజీమాకు బ్రాహ్మణకొట్కూరు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ రూ.2లక్షల చెక్కును సోమవారం అందజేశారు. నజీమా భర్త ఎస్.బాషా ఇండియన్ బ్యాంక్ ఖాతాదారుడుగా ఉంటూ ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన కింద సంవత్సరానికి రూ.20 ఇన్సూరెన్స్ చెల్లిస్తూ ఉండేవాడు. ఇటీవలే ఎస్.భాషా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఢీకొని మృతి చెందడంతో నామినిగా ఉన్న అతని భార్య చెక్కును మేనేజర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్స్ నాగార్జున,రియాజుద్దీన్, ఎస్.ఎస్.టి.సంస్థ పీడీ ఆంజనేయులు, టిడిపి నాయకులు హరిసర్వోత్తమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**తుగ్గలి, ఆగష్టు 11, ప్రభాతవార్త :**



అప్పుల భాద తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన తుగ్గలి మండలం జొన్నగిరి పోలీసు స్టేషన్‌లోని కదమకుంట్ల గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. బోయకాయల సుదర్శన్((30) అనే వ్యక్తి తన సొంత పొలంతో పాటు కౌలుకు కొంత పొలం తీసుకొని సాగు చేస్తున్నాడు. పంట పొలాలు సాగు పట్టుబడుల కొరకు బ్యాంక్‌లో మరియు గ్రామస్తుల వద్ద అప్పులు చేశాడు. చేసిన అప్పులు పెరిగి పోవడం, పంటలు దిగుబడులు రాక ఆర్థిక ఇబ్బందులతో బాకీలు తీర్చే మార్గం కనపడక మానసిక ఒత్తిడికి గురై తన పొలంలో పురుగుల మందు తగి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి భార్య మనీషా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లుగా జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తెలిపారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం జయప్రదం చేయండి

**పత్తికొండ,ఆగష్టు 11,ప్రభాతవార్త:**



ఈ నెల 12వ తేదీన అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ అంగన్వాడీ కేంద్రాలలో, కళాశాలలో జరిగే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డాక్టర్.సుజాత తెలిపారు. సోమవారం 1వ సచివాలయంలో పోష్టర్లను విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతు మొత్తం కో లోకేటెడ్ పిహెచ్‌సి పత్తికొండలో 15690 మంది పిల్లలు తెలిపారు. ఎనిమిది కళాశాలలు, 29 స్కూళ్ళు, 39 అంగన్వాడీ కేంద్రాలలోని ఒకటి నుంచి 19 ఏళ్ళు పిల్లలందరికి ఈ టాబ్లెట్ భోజన విరామము అనంతరం వేయబడుతుందని, అలాగే బయట ఉన్న పిల్లలకుఉ కూడా మాత్రలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సాయిబాబా, వెంకటేశ్వర్లు, ప్రకాష్, గంగరత్నమ్మ, వరలక్ష్మి, ఎఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# రావుస్ కళాశాల వాణిజ్య విద్యార్థుల క్షేత్ర పర్యటన

**ఎమ్మిగనూరు, ఆగష్టు 11, ప్రభాతవార్త :**




రావుస్ కళశాల విద్యార్థులు క్షేత్ర పర్యటన ద్వారా జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ కార్యాలయాన్ని సందర్శించిన బీకామ్ బాలుర విద్యార్థులు. వినియోగదారుల చట్టాలపై అవగాహన కల్పించిన ఉన్నత అధికారులు. పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాల వాణిజ్యశాస్త్ర శాఖ విభాగాధిపతి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో క్షేత్ర పర్యటన సోమవారం నిర్వహించారు. ఈ క్షేత్ర పర్యటనలో భాగంగా జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కార్యాలయాన్ని కళాశాలలో చదువుతున్న సెకండ్ ఇయర్ మరియు థర్డ్ ఇయర్ బీకామ్ కామర్స్ కోర్స్ బాలుర విద్యార్థులు సందర్శించారు. జిల్లా వినియోగ దారుల విభాగాల పరిష్కార కమిషన్ జడ్జి ఎం. కరణం కిషోర్, కన్స్యూమర్ మెంబర్ ఎన్. నారాయణరెడ్డి, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ స్టేట్ లీడర్ కుమార్ లతో పాటు అడ్వకేట్స్ అనిదిప్ రెడ్డి, శ్యామ్ కుమార్ పాల్గొని విద్యార్థులకు వినియోగదారుల చట్టాలపై అవగాహన కల్పించారు. తరువాత కళాశాల వాణిజ్య విభాగాధిపతి విజయ్ కుమార్, కళాశాల వాణిజ్య సీనియర్ అధ్యాపకులు వీరేష్ మాట్లాడుతూ ఈ క్షేత్రపర్యటన మా విద్యార్థులకు మరేంతో స్ఫూర్తినిచ్చిందని, తద్వారా మా విద్యార్థుల్లో వినియోగదారుల చట్టాలకు సంబందించిన అపోహలన్నీ తొలగిపోయాని కొనియాడారు. కళాశాల తరఫున వినియోగదారులు ఉన్నతాధికారులకు కళాశాల కామర్స్ అధ్యాపకులు శాలువతో చిరు సన్మానంతో సత్కరించారు .ఈ క్షేత్ర పర్యటన ద్వారా వినియోగదారుల చట్టాలపై అవగాహన కల్పించిన జిల్లా ఉన్నతాధికారులకు మరియు సహకారమందించిన అడ్వకేట్స్ కుమార్, శ్యామ్ కుమార్ కు మరియు ఎమ్మిగనూరు పట్టణ సీనియర్ న్యాయవాది ఎన్. చార్లెస్ కు ప్రత్యేక కృతజ్ఞతలని తెలిపారు. చివరిగా కళాశాల బీకామ్ బాలుర విద్యార్థులు మాట్లాడుతూ క్షేత్ర పర్యటన మాకెంతో సత్ఫలితాలు అందించిందని వినియోగదారుల చట్టాలు మరియు హక్కుల గురుంచి ఈ క్షేత్ర పర్యటనకు మమ్మల్ని ప్రోత్సహించిన కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి గారికి ధన్యవాదాలని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ క్షేత్రస్థాయి సందర్శనకు కళాశాల కామర్స్ విభాగాధిపతి విజయ్ కుమార్, కామర్స్ సీనియర్ లెక్చరర్ వీరేష్ లతోపాటు బీకామ్ బాలుర విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న మాజీ మంత్రి సిద్ధారాఘవరావు

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు11, ప్రభాతవార్త :**



శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను సోమవారంనాడు మాజీ మంత్రి సిద్ధారాఘవరావు దంపతులు మల్లన్న దర్శనార్థమై శ్రీశైలంకు చేరుకున్నారు.వారికి ఆలయ రాజగోపురం వద్ద ఆలయ ఆదికారులు, అర్చక స్వాములు సాదర స్వాగతం పలికారు. తదుపరి శ్రీస్వామిఅమ్మవార ్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించు కున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనములు వల్లించగా అర్చకస్వాములు తీర్థ ప్రసాదములు అందజేసారు. ఆలయ ఈఓ ఎం.శ్రీనివాసరావు శ్రీస్వామివార్ల శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదములు అందజేసారు. శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.అనంతరం దేవస్థానంలో మాజీ మంత్రి సిద్ధారాఘవరావు నిర్మించనున్న అతిది గృహంకు ఆలయ ఆగమ పండింతుల పర్యవేక్షణ లో చీమకుర్తికి చెందిన ప్రముఖ వేదపండింతులు నెలబోట్ల రామకృష్ణ శాస్త్రి వేదపండింతులు శాస్త్రోక్తంగా భూమి పూజలు నిర్వహంచారు. జ్యోతిగ్రానేట్ సి.ఓ.ఓ.మావూలేటి శివరామ్, సంకా కృష్ణామూర్తి పాల్గోన్నారు.

# వెల్దుర్తిలో డెంగీ కేసు నమోదు

**- కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యచికిత్సలు పొందుతున్న చిన్నారి...**

**వెల్దుర్తి, ఆగస్టు11, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని చిన్నారి సమ్రిన్‌కు డెంగీ జ్వరం వచ్చినట్లు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు తెలిపారని కుటుంబసభ్యులు తెలిపారు. పట్టణంలోని 9వ వార్డులో నివాసముంటున్న మహామ్మద్‌రఫీ, ఖాసిమల 4వ కుమార్తె స మ్రిన్,స్థానిక బాలికల పాఠశాలలో 7వ తరగతి చదువుతుంది. ఈనెల5న వెల్దుర్తి సిహెచ్‌సిలో జ్వరంతో చేరింది. ఈనెల9వరకు అక్కడే వైద్యుల పర్యవేక్షణలో వైద్యసేవలు పొందింది.ఎంతకు జ్వరం తగ్గకపోవడం, రక్తకణాలు తగ్గడంతో వైద్యులు ఆ చిన్నారిని కర్నూలుకు రెఫర్ చేయగా 108 అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు అన్నిపరీక్షలు చేశారని తల్లితండ్రులు తెలిపారు. సోమవారం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు తమతో మాట్లాడుతూ వైద్యపరీక్షల రిపోర్టు వచ్చిందని మీ కుమార్తెకు డెంగీ జ్వరం వచ్చిందని రక్తకణాలు తగ్గాయని చెప్పినట్లు వారు అన్నారు. త ్వరలోనే కోలుకుంటుందని మెరుగైన వైద్యసేవలు అందిస్తామని తెలిపినట్లు వారు పేర్కొన్నారు.

# యాగంటి దేవస్థానం పాలకమండలికి ధరఖాస్తు చేసుకోండి

**- సహాయ కమిషనర్ బి పాండురంగారెడ్డి**

**బనగానపల్లె, ఆగష్టు 11, ప్రభాతవార్త ః**



బనగానపల్లె మండలంలో ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీఉమామహేశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి ఏర్పాటుకు అర్హులైన అభ్యర్థులకు ధరకాస్తులు ఆహ్వానిసు ్తన్నట్లు ఆలయ సహాయ కమిషనర్ కార్యనిర్వాహణ అధికారి డి పాండురంగారెడ్డి సోమవారం తెలిపారు. ఈమేరకు ఆయన ఒకపత్రిక ప్రకటనలో రాష్ట్రదేవాదాయశాఖ అదేశాల మేరకు యాగంటి దేవస్థానం పాలకమండలి నియమకం కొరకు 20 రోజుల్లో ్ల అభ్యర్థులు తమ అభ్యర్థిత్వాలను దేవస్థానం సహాయ కమిషనర్‌కు అందజేయాలనా ్నరు.

# శ్రీఆచార్య జూనియర్ కళాశాలలో ఫ్రేషర్స్‌డే వేడుకలు

**కర్నూలు విద్య, ఆగష్టు 11, ప్రభాతవార్త ః**




కర్నూలునగరం, వెంకటరమణ కాలనీ అజ్వా ఫంక్షన్ హాల్‌లో శ్రీఆచార్య జూనియర్ కళాశాలలో ఫ్రేషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ద్వితీయ సంవత ్సరం విద్యార్థులు, ప్రథమ సంవత ్సరం విద్యార్థులను ఆనందోత్స వంతో ఆహ్వానించారు. ఈవేడుకలకు డాక్టంర అనంత శర్మ, న్యూరోసర్జన్ డాక్టర్ సుస్మిత, డాక్టర్ ప్రసాద్, ఆర్థోఫెడిక్ సర్జన్ రవీ ంద్రనాధ్‌శర్మ, డైరెక్టర్లు హాజరయ్యారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ విద్యారు ్థలు డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. అలాగే ర్యాగింగ్ భూతాన్ని కళాశాల నుండి తరిమికొటా ్టలన్నారు. క్రమశిక్షణతో విద్యార్థులు మంచి మార్కులతో రాణించాలని, పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉన్నతస్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భిణీలు పోషకాహారల పదార్థాలను తినాలి

**- సూపరింటెండెంట్ డాక్టర్.బాలచంద్రారెడ్డి**

**వెల్దుర్తి, ఆగస్టు11, ప్రభాతవార్త :**



గర్బిణీలు పోషకాహారల పదార్థాలను తినాలి- సూపరింటెండెంట్ డాక్ట ర్.బాలచంద్రారెడ్డి అన్నారు. స్థానిక సిహెచ్‌సిలో గర్బిణీలకు సోమవారం సూపరింటెండెంట్ డాక్టర్.బాలచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వైద్యులు డాక్టర్.సోమ శంకరవరప్రసాద్, డాక్టర్.సాహిత్యజయరాం వైద్యసేవలు అందించారు. వారు గర్బిణీలకు అన్ని రకాల వైద్యపరీక్షలు నిర్వహించి తగు సూచనలు, సలహాలతో పాటు వారు తీసుకోవాల్సి న జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.వారికి తగిన మందులు అందజేశారు. గర్బిణీలకు వైద్యశాలలో మౌలికవసతులు కల్పించారు. వారు కూర్చునేందుకు కుర్చీలు,బెంచీలను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెరువును తలపిస్తున్న పాఠశాల ప్రాంగణం..

**- జలయమైన పాఠశాల ప్రాంగణంలో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు**

**దేవనకొండ, ఆగస్టు11, ప్రభాతవార్త ;**



మండలకేంద్రమైన దేవనకొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వర్షపునీరు చేరి చెరువును తలపిస్తోంది. దీంతో పాఠశాలలోకి వెళ్లేందుకు విద్యార్థులు ఇబ ్బందులు పడుతూ వర్షపునీటిని దాడుకుంటూ వెళ్లాల్సి న పరిస్థితి నెలకొంది. కొందరు విద్యార్థులు నీటిలో జారి కింద పడిన ఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వర్షపు నీటిని తొలగించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్ననరు.

# శ్రీఉమామహేశ్వర్లుకు వైభవంగా పల్లకీ మహోత్సవం

**బనగానపల్లె, ఆగష్టు 11, ప్రభాతవార్తః**

బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి శ్రీఉమామహేశ్వరస్వామి ఆలయం నందు సోమవారం వైభవంగా పల్లకీ మహోత ్సవాన్ని నిర్వహించారు. ఈమేరకు ప్రదోశకాల ప్రత్యేక పూజల అనంతరం శ్రీస్వామివార్ల ఉత్స వమూర్తులను అదంగా అలంకరించి పల్లకీ నందు కూర్చొండచేసి నందిమండపంలో వేంచేపుచేసి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీస్వామి అమ్మవార్లకు శాస్త్రోక్తంగా మరియు వూభవపేతంగా పల్లకీ మహోత ్సవం నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు శ్రీస్వామివారి తీర్థప్రసాదాలు ఆలయ అర్చకులు అందజేశారు. ఈకార్యక్రమం నందు ఆలయ కార్యనిర్వాహణ అధికారి డి పాండురంగారెడ్డి, యాగంటి ఉప సర్పంచ్ మౌలీశ్వర్‌రెడ్డి, పాతపాడు సర్పంచ్ మహేశ్వర్‌రెడ్డి, ప్రధాన అర్చకులు మహేష్‌శర్మ, సత్యనారాయణశర్మ, లోకనాధ్‌శర ్మ, దేవుడు, రాఘవేంద్రశర్మ, ప్రవీన్‌శర్మ, ఆలయ సిబ్బంది ప్రసాద్, రమేష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహానంది క్షేత్రంలో వైభవంగా పల్లకీ సేవ

**మహానంది, ఆగష్టు 11, ప్రభాతవార్తః**



మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీకామేశ్వరీ సహిత మహానందీశ్వరస్వామి వారికి శ్రావణమాస సోమవారం సందర ్భంగా వైభవంగాపల్లకీ సేవ నిర్వహించారు ముందుగా స్వామి అమ్మవార్లకు ఉత్స వమూర్తులను పల్లకీలో కొలువుదీర్చి ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని, అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్య క్రమాలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో మేళతాళాలతో పల్లకీసేవ వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఇంచార్జీ ఆలయ పర్యవేక్షకులు సుబ్బారెడ్డి, దేవస్థానం అధికారులు సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతల అరెస్టులు ఖండిస్తున్నాం

**ఆళ్లగడ్డ, ఆగష్టు 11, ప్రభాతవార్తః**



కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి మల్లిఖార్జున కార్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీలను, ఇండియా కూటమి నాయకులను ఢిల్లీలో అరెస్టుచేయడం దారుణమని ఈ అక్రమ అరెస్టులు పూర్తిగా ఖండిస్తున్నామని ఆళ్లగడ్డ కాంగ్రెస్‌పార్టీ నియోజ కవర్గం ఇంచార్జీ బరుగోడ్ల ఉశేన్‌బాషా పేర్కొన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం మనకు ఇచ్చిన వజ్రాయుదం అయిన ఓటును బిజెపి అధికార దుర్వినియోగం చేస్తుం దన్నారు. రాహుల్‌గాంధీ బయటపెట్టిన నిప్పులాంటి నిజాలపై సమాధానం చెప్పేదమ్ములేక అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు. బిజెపి అధికారం కోసం ఎన్నికల కమిషన్‌నే కలుషితం చేశారని అవేదన వ్యక్తం చేశారు. ఇండియా కూటమి నాయకులు ఢిల్లీలో ఎన్నికల కమిషన్ డిజిటల్ ఓటర్ లిస్టు ఇవ్వా లని ఓటరు జాబితా తప్పులతడకతో ఉందని దాన్ని సరిచేయాలని ధర్నాచేస్తున్న నాయకులను అరెస్టు చేయడం దారుణమన్నారు. ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు పునాది లాంటిది అలాంటి ఓటుకు ఎన్ని కల కమిషన్ విలువలేకుండా ఓటరు జాబితాను విచ్చలవిడిగా నకిలీ ఓట్లతో డబుల్ ఓట్లతో తయారు చేసి బిజెపి గెలుపుకు సహకరించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యంచేయడమే అన్నారు.

# శ్రీమఠం గోశాలలో భారీ అగ్ని ప్రమాదం..

**- గోవుల ప్రాణాలను కాపాడాలిన గోశాల సిబ్బంది**

**మంత్రాలయం, ఆగస్టు11, ప్రభాతవార్త ;**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం ఆధ్వర్యంలో నిర్వహించిన గోశాలలో సోమవారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. గోశాల గోడౌన్‌లో అకస్మాత్తుగా మంటలు వ్యాపించడంతో గమనించిన గోశాల సిబ్బంది గోవులను బయటికి వదిలేసి గోవుల ప్రాణాలను కాపాడారు. సుమారుగా లక్షల విలువ చేసే పశుగ్రాసం కాలి బూడిదయ్యింది. అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. ఎమ్మిగనూరు అగ్నిమాపక సిబ్బంది గోశాలకు చేరుకుని మంటలను అదుపు చేశారు. అంతలో పశుగ్రాసం దాదాపుగా కాలి బూడిదయ్యింది.

# ఉరుకుంద ఈరన్నస్వామివారికి లక్ష పుష్పార్చన కార్యక్రమం

**- నూతన డి.సి. కె.వాణి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు**

**కౌతాళంరూరల్, ఆగస్టు11, ప్రభాతవార్త ;**



రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ఒక్కటైన కౌతాళం మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి వారి ఆలయంలో శ్రావణమాసం మూడో సోమవారం సందర్భంగా నూతన డిప్యూటీ కమిషనర్ కె.వాణి ఆధ్వర్యంలో లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారికి పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు డీసీ కె.వాణి తెలిపారు.

# ఆదోని మున్సిపాలిటీ 24వ వార్డు ఉప ఎన్నిక జరిగేనా..?

**- మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జైభీమ్ సాయిరామ్**

**ఆదోనిలీగల్, ఆగస్టు11, ప్రభాతవార్త ;**



ఆదోని మున్సిపాలిటీ 24వ వార్డు ఉప ఎన్నిక జరిగేనా అని మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జైభీమ్ సాయిరామ్ సంబంధిత అధిఆరులను ప్రశ్నించారు. ఈ మేరకు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో సర్పంచ్, జెడ్పీటీసీ, కౌన్సిలర్ అన్ని చోట్ల ఎన్నికలు జరిగేటప్పుడు ఆదోని మున్సిపాలిటీలో 24వ వార్డు కౌన్సిలర్ కె.లక్ష్మమ్మ మరణించి ఐదు నెలలు కావొస్తున్నా ఎన్నికలు ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. 24వ వార్డు కౌన్సిలర్ మృతిచెందడంతో వార్డులో అభివృద్ధి కుంటు పడిందన్నారు. ఇంకెన్ని రోజుల్లో ఎన్నికలు జరుగుతాయని ప్రశ్నించారు. కల్లుబావి బీసీ కాలనీ, శంకర్‌నగర్‌లో ఇప్పుడు జరుగుతున్న 24వ వార్డులో రోడ్లు, డ్రెయినేజీలు లేక కొన్నిచోట్ల కరెంట్ ఫోల్స్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నీటి సమస్య కూడా నెలకొందన్నారు. ప్రజలు ఎవరిని ప్రశ్నించాలో తెలియని పరిస్థితిలో ఉనానరన్నారు. ఇప్పటికైనా ఎన్నికలు జరిపి 24వ వార్డు కౌన్సిలర్ ఖాళీని భర్తీ చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన కోరారు.

# ఇట్స్ స్పిరిట్ టైమ్ మూవీ పోష్టర్లు

**నందికొట్కూరు,ఆగష్టు 11,ప్రభాతవార్త:**



డైరెక్టర్ ఎస్.ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఇట్స్ స్పిరిట్ టైమ్ అనే మూవీకి సంభంధించిన పోష్టర్ మరియు టీజర్‌ను వ్యవసాయశాఖ సంఘం ఛైర్మన్ ఎస్.ముర్తుజావలి విడుదల చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు మన ఏరియా వారు ఈ ప్రాంతంలో ఇలాంటి మూవీలు తీయడం చాల హార్షణీయమని అలాగే యూటూబ్ చానల్ వారిని ఆయన అభినంధించారు. నటీనటులు ఎమ్,మాలిక్ మాస్టర్, జెబి , శ్రీనిధి, డి.సరితత, అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని రోటరీ క్లబ్ కి అరుదైన గౌరవం

**ఆదోని, ఆగష్టు 11, ప్రభాతవార్త :**



ఆదోని రోటరీ క్లబ్ కి అరుదైన గౌరవం లభించిందని రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు సందీప్ రెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు సైఫుల్లా తెలిపారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో రోటరీ క్లబ్ సేవలు మొదలై దాదాపు 70 ఏళ్లు అయినప్పటికీ ఎన్నడూ లేని విధంగా ఆదోని రోటరీ క్లబ్ కు నాలుగు అవార్డులు రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రొద్దుటూరు లో నిర్వహించిన రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ 3160 డిస్టిక్ అవార్డ్స్ కార్యక్రమంలో 202425 వ సంవత్సరానికి తుంగభద్ర జోన్ క్లబ్ ఉత్తమ అధ్యక్షుడిగా సందీప్ రెడ్డికి, ఉత్తమ కార్యదర్శిగా డాక్టర్ సైఫుల్లకు అవార్డులను డీజీ సాధు గోపాలకృష్ణ, రోటరీ ఇంటర్నేషనల్ మాజీ డైరెక్టర్ రవి వడ్లమని చేతుల మీదుగా తీసుకోవడం జరిగిందని తెలిపారు. దీంతోపాటు ఫోర్ అవెన్యూ ఆఫ్ సర్వీస్ అవార్డు, తుంగభద్ర జోన్ బెస్ట్ క్లబ్ అవార్డులు రావడం మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. రానున్న కాలంలో ఆదోని రోటరీ క్లబ్ నుండి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. రోటరీ క్లబ్ సభ్యులు ప్రశాంత్ గాంధీ, ఇతేష్, వినయ్, సాబీర్ పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్నకు సహస్ర దీపార్చనలు

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు11,ప్రభాతవార్త**



శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబా, మల్లికార్జున స్వామివార్లకు సోమవారం సేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్స వమూర్తులకు సహస్రదీపార్చన జరిపారు.ముందుగా ఉత్స వరులకు ప్రత్యేక అర్చనలు,హారతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు.అనంతరం ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్లకు వెండిరథోత్స వ సేవ జరిపారు.మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామిఅమ్మవార్లకు శాస్త్రబద్ధంగా దీపార్చన,వెండిరథసేవలు నిర్వహించడం అనవాయితి.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,అర్చకస్వాములు,వేద,ఆగమ పండింతులు పాల్గోన్నారు.

# ప్రజలు అందరు సుఖసంతోషాలతో ఉండాలని వరుణయాగం

**ఆస్పరి, ఆగష్టు 11, ప్రభాతవార్త :**
ప్రజలు అందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుతు బిణిగేరి శ్రీపంచలింగేశ్వరస్వామి ఆలయ నిర్వాహకులు శ్రీనివాసనాయన వరుణయాగం కార్యక్రమం నిర్వహించారు. సోమవారం స్తానిక ముళేశ్వరస్వామి ఆలయంలో గ్రామసర్పంచ్ మూలింటిరాధమ్మ, మూలింటి రాఘవేంద్ర ఆధ్వర్యంలో ఈశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకం, మహామంగళహారతి నిర్వహించారు. వేదపండితులు మల్లికార్జునశర్మ వరుణయాగం,ప్రత్యేక పూజలు, హోమాలు చచేశారు.. అదే విధంగా గ్రామ పెద్దబావిలో



పుణ్యావచనం, ఊరి చివరిలో ఉన్న చెరువులో గంగమ్మకు జలహారతి ప్రత్యేక పూజలు, మంగళవారతి ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సంధర్భంగా శ్రీనివాసనాయన మాట్లాడుతు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే వరుణయాగం హోమాలు చేయాలన్నారు. ఏడాది కాలంలో వర్షాలు సకాలంలో కురిసి పంటలు బాగా పండి రైతన్నలు ఆనందంగా ఉంటారన్నారు. ఈ యాగంలో విశ్వనాథ్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, విఠిలారెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి దంపతులు కూర్చోన్నారు. భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ రామేశ్వర్‌రెడ్డి, ఎంపిడివో గీతావాణి, ఉప సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, కృష్ణారెడ్డి, మహానంది, బాలు, దేవరింటి కకృష్ణ, మేకల రంగనాథ్, సతీష్‌కుమార్, గ్రామస్తులు దత్తాత్రేయరెడ్డి, కేశవరెడ్డి, దుమ్ము నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న పూల వ్యాపారస్థులు

**చాగలమర్రి, ఆగష్టు 11, ప్రభాతవార్తః**
కడప జిల్లా కానగూడూరు గ్రామానికి చెందిన పూల వ్యాపారులు వారి చేతి వాటాని న్న ప్రదర్శిస్తు చాగలమర్రి పట్టణంలో పూలమండి వ్యాపారం నిర్వహిస్తు రెండు బోలెరోల్లో వాహనాలు ఒకటే నంబర్ పేట్లు పెట్టుకొని పూలు తోలుతూ ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టడంతో ఈ వ్యాపారస్థుల గుట్టును చాగలమర్రి ఎస్ఐ సురేష్



రట్టు చేశాడు.ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు ఈనెల 8న రాత్రి టోల్‌ప్లాజా వద్ద వాహనాలు తనికీ నిర్వహిస్తుండగా ఏపీ39యుఎన్ 5808 వాహనం పూలలోడ్‌తో చాగలమర్రి నుండి హైదరాబాద్ వైపు వెళ్తుండగా గుర్తించడం జరిగింది. కేవలం నిమిషాల వ్యవధిలోనే మరో బోలేరో వాహనం పూల లోడ్‌తో అదే నంబర్ ఏపీ39యున్5808 నంబర్‌తో టోల్‌ప్లాజా సమీపానికి చేరుకుంది తనికీలు నిర్వహిస్తున్న పోలీసులను చూసి డ్రైవర్ పారిపోయేందుకు బోలేరో వాహనాన్ని వేగంగా చాగలమర్రి వైపు మళ్లించారు. అప్రమత్తమయిన పోలీసులు వాహనాన్ని వెంబడించి చాగలమర్రి సమీపంలో పట్టుకొని రెండు పూలలోడ్‌తో వెళ్తున్న వాహనాలను చాగలమర్రికి తరలించినట్లు తెలిపారు. ఈనెల 10న వాహనాలకు సంబంధించిన వివరాలను నంద్యాల ఆర్టీవో కార్యాలయానికి పంపడం జరిగిందన్నారు. వీటిపై ఆర్టీవో కార్యాలయ అధికారులు పరిశీలించి నివేదికలు ఇచ్చిన తరువాత ఉన్నతాధికారుల అదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. నంద్యాల ఎఎంవిఐ చాగలమర్రి పట్టణంలోని పట్టుబడిన వాహనాలను నంద్యాల ఆర్ట్ీవో కార్యాలయం ఎఎంవిఐ నాగేంద్రరావు సిబ్బంది రవికుమార్‌లు సోమవారం తనిఖీలు నిర్వ హించారు. ఒకేనంబర్‌తో ఉన్న వాహనాలను పరిశీలించారు. ఈసందర ్భంగా ఆయన మాట్ాడుతూ ఏపీ39యుఎన్5808 నంబర్ గల వాహనానికి పర్మిషన్లు టాక్సులు కట్టకుండా తిప్పుతున్నారన్నారు. అదే నంబర్‌తో ఉన్నమరో వాహనంకు ట్యాక్సు కట్టుకుండా తిప్పుతున్నారన్నారు. ఈరెండు వాహనాలకు సంబంధించి జరిమానా విధించడమా కోర్టు అప్పగించడమో జరుగుతుందన్నారు.

# పాఠశాల ఆవరణంలో నిలిచిన వర్షం నీరు

**: పాఠశాలలోకి రావడానికి ఉపాధ్యాయులు విద్యార్థులు ఇక్కట్లు**

**పగిడ్యాల, ఆగష్టు 11, ప్రభాతవార్త :**
ఎడతెరిపిలేకుండా సోమవారం తెల్లవారుఝామున కురిసిన భారీ వర్షానికి పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలోని మండల పరిషత్ ఆదర్శ పాఠశాల ఆవరణంలో వర్షంనీరు నిలిచిపోయింది. దీంతో పాఠశాల ఆవరణంలోకి వెళ్లడానికి ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు.



కొద్దిపాటి వర్షం పడితేచాలు పాఠశాల ఆవరణంలో వర్షంనీరు నిలిచిపోవడంతో సతమతమైపోతున్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాలలోని తరగతి గదులలోకి వెళ్లెందుకు నానాయాన పడుతున్నారు. సోమవారం పాఠశాలను సిపిఐ మండల కన్వీనర్ మజీద్, నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొద్దిపాటి వర్షానికి పాఠశాల అవరణఅంతా జలమయం కావడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గతంలో 1నుండి 2వతరగతి చదువుతున్న 22 మంది విద్యార్థలకు మాత్రమే ఉపాధ్యాయులు విద్యాబోధన చేసేవారనీ, అయితే ప్రభుత్వం మారడంతో 1 నుండి 5వతరతగతివరకు పెంచడంతో విద్యార్థుల సంఖ్య 93 కు చేరుకుందన్నారు. అయితే తరగతి గదులు మాత్రమే రెండు ఉన్నాయనీ విద్యార్థులకు తరగతుల కొరత ఏర్పడిందన్నారు. కావున సంబంధితాధికారులు స్పందించిన పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలనీ సిపిఐ మండల కన్వీనర్ మజీద్ కోరారు. ఆయన వెంట నాయకులు అబ్దుల్‌కలాం, గణేష్, ప్రసాద్, యూసప్, వరలి తదితరులు పాల్గొన్నారు.

# లోక కల్యాణార్థం పంచమఠలాలో పూజాదికాలు

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు11, ప్రభాతవార్త :**
లోక కల్యాణార్థం పంచమఠలాల్లో సోమవారంనాడు ఉదయం విశేషంగా అభిషేకం,పుష్పార్చనలు జరిపించ బడ్డాయి. ఈ పూజ కార్యక్రమాల్లో శ్రీశైల దేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ముందుగా ఘంటామఠం లో ఆ తరువాత వరుసగా బీమ శంఖరమఠం, విభూతి మఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠలలో ఈ పూజా దికాలు జరిపించడం జరిగింది. కాగా ఈ రోజు జరిగిన



విశేషపూజాదికాల్లో ముందుగా అర్చకస్వాములు, లోక కలా ్యణ సంకల్పాన్ని పఠించారు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతి వైపరీత్యాలు సంబవించకుండా సకాలంలో తగినంత వరా ్షలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి అకాల మరణాలు రాకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిరి ్వఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్దంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి.

# శ్రీకృష్ణాష్టమి వేడుకలు పోస్టలను అవిస్కరించిన డాక్టరు

**కోవెలకుంట్ల, ఆగస్టు 11, ప్రభాతవార్త :**
పట్టణఫంలో ఏటా కృష్ణాష్టమి వేడుకలు త్రైత సిద్ధాంతం వారి అద్వర్యంలో నిర్వహిస్తారు వాటికి సంబందించి ప్రతులను డాక్టరు రామిరెడ్డి అవిస్కరించారు. ఈ నెల 16 తేది నుండి 6 రోజుల పాటు కోవెలకుంట్ల పట్టణంలోని త్రైత సిద్ధాంత ప్రబోదసేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కమిటి



అద్యక్షలు, సభ్యులు యు.జనార్ధన్ సారథ్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తారు. ఈవేడుకలను విజయవంతము చేయాని పట్టణంలోని ప్రముఖులకు అహ్వాన పత్రికలు అందించారు. అందులో బాగంగా సీరియర్ డాక్టరు పట్టణలోని పేదయువతులు దేవుడుగా కొలిచే డాక్టరు రామిరెడ్డి ఈ కృష్ణాష్టమి వేడుకల పోస్టలను అవిస్కరించారు.

# ప్రభుత్వ అనుమతుల్లేకుండా పాఠశాలలను నిర్వహిస్తే చర్యలు

**గూడూరు,ఆగష్టు 11, ప్రభాతవార్త ః**
ప్రభుత్వ అనుమతుల్లేకుండా పాఠశాలలను నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని గూడూరు మండల విద్యాదికారి సునీలమ్మ హెచ్చరించారు. సోమవారం పట్టణంలో జీనియస్ గ్లోబుల్ స్కూల్‌కు ప్రభుత్వ అనుమతితో 7వ తరగతి వరకు మాత్రమే విద్యార్థులకు చదువులు సాగించాల్సి ఉంది. అయితే



ఇక్కడి యాజమన్యం ప్రభుత్వ నిబంధనలను గాలికొదిలేసి అనధికారికంగా 8వ తరగతి నిర్వహిస్తూ విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్నారు. అంతే గాక ఈ పాఠశాలల్లో చదివే విద్యార్థుల నుంచి ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా అధిక ఫీజులు వసూలు చస్తూ విద్యను వ్యాపారంగా మార్చడం గమనార్హం. ఇలాంటి వాటిపై స్థానిక ప్రజలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ఇచ్చిన సమాచారాల మేరకు ఇక్కడి మండల స్థాయి విద్యాశాఖాధికారులు ఆకస్మాతుగా పాఠశాలను తనిఖీ చేయగా ఇక్కడ ప్రభుత ్వ అనుమతితో 7వ తరగతి వరకే విద్యా బోదనలు జరగాల్సి ఉండగా అదనంగా మరో తరగతిని అనధికారికంగా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తించారు. ఈ మేరకు ఎంఇవో సునీలమ్మ ఇక్కడి ప్రైవేట్ విద్యా సంస్థల యాజమన ్యం చేసే మోసాలను గుర్తించి వీటిపై తాను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతుల్లేకుండా అదనపు తరగతులను నిర్వహిస్తే అలాంటి స్కూళ్ల గుర్తింపును రద్దు చేస్తామని హెచ్చరించారు.

# బసాపురం గ్రామానికి కొత్త బ్రిడ్జి ఏర్పాటు చేయాలి

**ఆదోని రూరల్, ఆగష్టు 11, ప్రభాతవార్త :**
బసాపురం గ్రామానికి కొత్త బుద్ధి ఏర్పాటు చేయాలని టీడీపీ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి ప్రభుత్వాన్ని కోరారు.అధిక వర్షాలతో వంక పొంగిపొర్లి గ్రామ రాకపోకలు నిలిచిపోయాయని తెలిపారు. 2014-19 టిడిపి ప్రభుత్వంలో వంక పూడిక తీయడం, చెట్లు తొలగించడం వంటి పనులు



జరిగాయని కానీ గత 5ఏళ్లు వైసీపీ ప్రభుత్వంలో అలాంటి చర్యలు లేవని విమర్శించారు. గ్రామాన్ని ముంపు నుంచి కాపాడేందుకు వంక ఇరువైపులా చెట్లు తొలగించి పూడిక తీయాలని, అలాగే బ్రిడ్జి నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్‌లను కోరారు.

# పగిడ్యాలలో భారీ ఎత్తున విద్యార్థుల ర్యాలీ

**: నినాదాలతో మారు మ్రోగిన పురవీదులు**

**పగిడ్యాల, ఆగష్టు 11, ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన పగిడ్యాలలో సోమవారం సాయంత్రం భారీ ఎత్తున విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాను చేతపట్టకుని విద్యార్థుల నినాదాలతో పురవీదులు మారు మ్రోగాయి. తహాహిల్దార్ శివరాముడు, ఎంపిడిఓ



శ్రీమతి సుమిత్రమ్మ, ఎంఈఓ పి.సుభాన్ ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ ఎంఈఓ కార్యాలయం మీదుగా బస్టాండుకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండులో మానవహారం నిర్వహించారు. ఈ ఊరేగింపులో విద్యార్థులకు జాతీయతను పెంపొందించేందుకు నినాదాలు చేశారు. జాతీయ సమైక్యత, జాతీయత భారతదేశం నామాతృభూమి భారతీయులంతా ఒక్కటే అనే నినాదాలు చేస్తూ ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, జెడ్పీపాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి..

**దేవనకొండ, ఆగస్టు11, ప్రభాతవార్త ;**
ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురాలని తహాసీల్దార్ రామాంజనేయులు, డిప్యూటీ ఎంపీడీఓ గోపాల్ పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమాన్ని సోమవారం దేవనకొండలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో కలిసి భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. స్వాతంత్ర్యం సమరయోధుల త్యాగాలు, పోరాటాల గురించి వివరించారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని అందరూ ఘనంగా నిర్వహించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధుల ఆత్మకు శాంతి చేకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మురళీమోహన్, ఏపీఓ రాజునాయక్, ఎంపీపీ లోక్కుదేవి భర్త లుమాంబ, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

# వీర ధ్యాన పిరమిడ్ కేంద్రానికి భూమిపూజ

**– పిరమిడ్ వీరధ్యాన కేంద్ర నిర్మాణానికి ఐదు సెంట్ల స్థలం విరాళంగా అందజేసిన దాతలు**

**మంత్రాలయం, ఆగస్టు11, ప్రభాతవార్త ;**
మండలంలోని వగరూరు గ్రామంలో చెరువు కట్ట నరసప్పస్వామి ఆశీస్సులతో వీరధ్యాన పిరమిడ్ కేంద్రానికి నీలకంఠారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్బంగా సమావేశం నిర్వహించారు. ఈ పిరమిడ్ వీరధ్యాన కేంద్ర నిర్మాణానికి నీలకంఠారెడ్డి ఐదు సెంట్ల స్థలాన్ని విరాళంగా ఇచ్చినట్లు



తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మిగనూరు రాఘవేంద్ర ధ్యాన పిరమిడ్ సభ్యులు కేఆర్ రాఘవరెడ్డి, ఈరన్నశెట్టి హజారయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ధ్యానం చేయడం వల్ల మనిషికి ప్రశాంతత కలగడమేకాకుండా శరీరంలో శక్తి పెరుగుతుందన్నారు. ధ్యానం చేయడం వల్ల శరీరం మనసు ఆత్మల మధ్య సామరస్యాన్ని సృష్టిస్తుందన్నారు. శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యం పొందాలంటే ధ్యానం తప్పకుండా చేయాలన్నారు. ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని పేర్కొన్నారు. శ్వాసమీద ధ్యాసతో ధ్యానం చేయడం వల్ల ఆధ్యాత్మికతలో జీవించడం మనిషికి సన్మార్గమన్నారు. శ్వాస మీద ధ్యాస ఉంచడం వల్ల శరీరానికి మనసుకు ఆధ్యాత్మికతకు ఎంతో ప్రశాంతత కలుగుతుందన్నారు. ధ్యానం చేయడం వల్ల రోగాలు కూడా నయమవుతాయన్నారు. సమావేశం అనంతరం ధ్యానం చేయించారు. ఈ కార్యక్రమంలో వీరభద్రారెడ్డి, శేషరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, తిమ్మాపురం నరసింహారెడ్డి, నారాయణ, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# సేవలు మరింత చేరువ చేసేందుకే..

**కర్నూలు, ఆగస్టు11, ప్రభాతవార్త ;**
సంభావ్య మార్కెట్లలో ఉనికిని బలోపేతం చేయడంతో పాటు సేవలను వినియోగదారులకు మరింత చేరువ చేసేందుకు తమ బ్రాంచ్ ఏర్పాటు చేసినట్లు కరూర్ వైశ్యా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్.. సీఈఓ రమేష్ బాబు పేర్కొన్నారు. స్థానిక నంద్యాల చెక్ పోస్ట్ వద్ద నూతన బ్రాంచ్ ఏర్పాటు



చేశారు. శాఖ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ విశ్వనాథ్, కర్నూలు వైద్య కళాశాల ప్రొఫెసర్ అండ్ హెచ్ఓడి డా. సావిత్రిలు కలసి ప్రారంభించారు. బ్రాంచ్ ప్రాంగణంలో ఏటీఎం ను కె వి సుబ్బారెడ్డి విద్యా సంస్థల అధినేత డాక్టర్ కె వి సుబ్బారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్.. సీఈఓ రమేష్ బాబు మాట్లాడుతూ నూతన శాఖ పొదుపు.. కరెంటు ఖాతాలతో సహా అకౌంట్లు, డిపా జిట్లు.. రుణాలు వంటి సమగ్రమైన బ్యాంకింగ్ సేవలను అందిస్తుందని స్పష్టం చేశారు. అన్ని ప్రాథమిక బ్యాంకింగ్ లావాదేవీలు.. వినియోగ దారుల ప్రత్యేక అవసరాలను తీర్చనుందని చెప్పారు. 150 కి పైగా ఫీచర్ల ద్వారా ఆర్థిక.. ఆర్థి కేతర సేవల సౌలభ్యాన్ని ఈ యాప్ ఇటీవల పలువురు కస్టమర్ స్నేహ పూర్వక ఫీచర్లతో అప్ గ్రేడ్ చేయ బడిందని వారు వెల్లడించారు.

# సమస్యలు పరిష్కరించాలి..

**: ఎంపిడిఓ కు వైసీపీ నాయకుల వినతి**

**ఆలూరు రూరల్, ఆగస్టు11, ప్రభాతవార్త ;**
ఆస్పత్రి ఆవరణం లో నూతనంగా నిర్మించిన భవనం ను ఆరంభించాలి కోరుతూ సోమవారం వైసీపీ నాయకులు స్పందన లో బాగంగా ఆలూరు ఎంపీడీవో మద్దిలేటి స్వామి కు



విన్నతిపత్రం అందించారు. ఆ పార్టీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి భాస్కర్ నాయుడు మాట్లాడుతూ పాత భవనం లో ఆస్పత్రి కొనసాగుతుండటం తెజో రోగులకు గదులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ఆస్పత్రి లో సిబ్బంది లేక స్కావెంజర్లు వైద్య సేవలు అందిస్తున్నారని ఫిర్యాదు చేశారు. అలాగే ఎంపీడీవో కార్యాలయం ముందు నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ కూడా ఆరంభానికి నోచుకోవడం లేదనీ పట్టణం లో వివిధ కాలనీలో ఉన్న బోరు నీటి గుమ్మి లు కూడా పని చేయడం లేదన్నారు అలాగే విచ్చల విడిగా రోడ్లపై సంచరిస్తున పశువుల వల్ల ప్రజలు భయాందోళన చెందుతునన్న పంచాయతీ అధికార్లు పట్టించుకోవడం లేదన్నారు. వీధి లైట్స్ లేక రాత్రి సమయాల్లో ప్రజలు బయటకు రావాలంటే బయపడుతునన్నారని వెంటనే పరిష్కార మార్గానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమం లో వైసీపీ నాయకులు వైసిపి నాయకులు కిషోర్, గౌడప్ప, వరుణ్, రాజశేఖర్, రాజు, లారీ శేఖర్, రాజు, సాయి, మనోహర్, రమణ, గజలప్ప పాల్గొన్నారు.

# జొన్నగిరి చెరువు కట్టను పరిశీలించిన తహసిల్దార్, ఏఈ

**– వార్త ప్రభావం కదిలిన అధికారులు**

**తుగ్గలి, ఆగష్టు 11, ప్రభాతవార్త:**
తుగ్గలి మండలం జొన్నగిరి చెరువుకట్ట నెల్లూరమ్మ దేవాలయం వద్ద చెరువు లోపల భాగం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ధ్వంసమై కుంగిపోవడంతో జొన్నగిరి చెరువు కట్టకు పొంచి ఉన్న ప్రమాదం అనే



శీర్షిక వార్తా తెలుగు దినపత్రికలో ప్రచరించిన విషయం పాఠకులకు విధితమే. ఆ కథనానికి స్పందించిన అధికారులు సోమవారం చెరువు కట్టను ఆర్డీవో భరత్‌నాయక్ ఆదేశాల మేరకు తహసిల్దార్ రవి, డిప్యూటి తహాసిల్దార్ సుధర్శన్ పరిశీలించారు. చెరువ కట్ట దెబ్బతిన్న ప్రాంతాన్ని అధికారులకు స్తానికులు చూపించడం జరిగింది. దెబ్బతిన్న ప్రాంతంలో చూసిన తహసిల్దార్ కట్టపై పెద్ద వాహానాలు తిరగకుండా చూడాలని, కట్ట మరమ్మత్తులకు గాను సంభంధిత ఇరిగేషన్ అధికారులతో చరవాణి ద్వారా చర్చించారు. డిఈ జిలాన్‌బాష, ఏఈ ధర్మేంధ్ర సాయంత్ర చెరువు కట్ట దెబ్బతిన్న ప్రాంతాన్ని పరిశీలించి ఎవరు ఎలాంటి భయాందోళనకు గురి కావలసిన అవసరం లేదన్నారు. ప్రస్తుతానికి వర్షపు నీటి ప్రవాహన్ని తట్టుకునేలా దెబ్బతిన్న ప్రాంతాన్ని మట్టిని వేసి ఇసుక బస్తాలను అడ్డు వేయడం జరుగుతుందన్నారు. వర్షపు నీరు తగ్గిన వెంటనే పనులను ప్రారంభిస్తామని స్తానికులకు తెలిపారు.

# మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

**గోనెగండ్ల, ఆగష్టు 11, ప్రభాతవార్త :**
గోనెగండ్ల మోడల్ స్కూల్ విద్యార్థుల సీట్ల సర్దుబాటు విషయంలో అవినీతికి పాల్పడిన ప్రిన్సిపల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఆర్‌పీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆఫ్రిద్,ఆర్‌యూఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునాథ్,ఆర్ఏవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాజా డిమాండ్ చేశారు.సోమవారం డిప్యూటీ డీఈవోకి వినతి పత్రం అందజేశారు.మోడల్ స్కూల్ లో సీట్ల పంపిణీ విషయంలో



ప్రిన్సిపల్ అవకతవకలకు పాల్పడిందని మెరిట్ వచ్చి విద్యార్థులకు కాకుండా మెరిట్ లేని విద్యార్థులకు సీట్లు ఇవ్వడం దారుణం అన్నారు.తల్లిదండ్రులు మా పిల్లలకు అన్యాయం జరిగిందని చెపితే మీ ఇష్టం ఉన్నవారికి చెప్పుకొండి అని నిర్లక్ష్యంగా సమాదానం ఇవ్వడం తన ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు.ఇందుకు స్పందించిన డిప్యూటీ డీఈవో విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చరని విద్యార్థి సంఘం నాయకులు తెలిపారు.

# బీసీ బాలికల వసతి గృహం ఏర్పాటు చేయాలి

**పత్తికొండ,ఆగష్టు 11,ప్రభాతవార్త:**
నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో బీసీ బాలికల వవసతి గృహం ఏర్పాటు చేయాలని ఎఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఆర్డీవో నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం



నాయకులు ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శివ, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యాక్షులు హానేమేష్ మాట్లాడుతు పత్తికొండ ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో దాదాపు 250 మంది విద్యార్థులు ఉన్నా అందులో విద్యార్థులకు రాత్రిపూట పడుకోవడానికి కూడా స్థలం లేదని అలాగే వర్షాకాలంలో వసతి గృహం అంత కారుతుందని దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే బీసీ బాలికలకు వసతి గృహం ఏర్పాటు చేయాలని కోరారు. గత 15 ఏళ్ళుగా పత్తికొండలో బీసీ బాలికల వసతి గృహం కోసం ఉద్యమాలు చేస్తూ వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని ఇప్పటికైన అధికారులు స్పందించి బీసీ బాలకల వసతి గృహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని లేని పక్షంలో విద్యార్థులతో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అల్తాతఫ్, ఉపేంద్ర, ఇబ్రమాన్, వినోద్, విశ్వనాథ్, రంగడు తదితరులు పాల్గొన్నారు.

# కొళాయిలు రాజకీయ నాయకులకు మాత్రమేనా..?

**ఆదోని రూరల్, ఆగష్టు 11, ప్రభాతవార్త :**
కపటి గ్రామంలో మంచినీటి కొళాయిలు రాజకీయ రాజకీయ నాయకులకు మాత్రమే ఉంటే సామాన్య ప్రజలకు కొళాయి లేక గొంతులు ఎండుతుందని జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని మండల అధ్యక్షుడు గుమ్మలా రాజేంద్ర మండల కార్యదర్శి సుధాకర్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా



వారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని కపటి గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని ఈ సమస్యపై ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ పలుమార్లు విషయాన్ని విన్నవించిన సమస్యను పరిష్కరించలేదని అన్నారు. ఇదే విషయం గ్రామపంచాయతీ కార్యదర్శి పలుమార్లు విన్నవించిన పట్టించుకోలేదని కానీ గ్రామంలో మాత్రం కొందరు రాజకీయ నాయకులు అండగా ఉన్న రాజకీయ నాయకుల ఇండ్లలో మాత్రం కొళాయిలు ఉన్నాయని ఉన్నాయని సామాన్య ప్రజలు నీటి సమస్యను ఎదుర్కోకుండా నీటి సమస్యను పరిష్కరించే మార్గంగా చూడాలని అధికారులు కోరారు

# నులి పురుగుల నివారణ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**ఆదోని, ఆగష్టు 11, ప్రభాతవార్త : 111**
ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో, సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అధ్యక్షతన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను అధికారులతో కలిసి



ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఆగస్టు 12వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జరగనుంది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ, పాఠశాలలు, అంగన్‌వాడీలలోని పిల్లలందరికీ ఉచితంగా నులిపురుగుల నివారణ మందులు అందజేయబడతాయని తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణలో ఈ కార్యక్రమం ఎంతో మేలు చేస్తుందని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తప్పనిసరిగా పిల్లలకు మందులు అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రఘురాం రెడ్డి, మెడికల్ ఆఫీసర్ షాహినాజ్ బేగం, సబ్ యూనిట్ ఆఫీసర్ మంజునాథ్, ఎం పి హెచ్ ఓ లక్ష్మీనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఐడీబీఐ బ్యాంకును బలహీనపరచొద్దు

**– దేశవ్యాప్త సమ్మెకు సంఘీభావంగా నిరసన ప్రదర్శన**

**ఆదోనిలీగల్, ఆగస్టు11, ప్రభాతవార్త ;**
లాభాల బాటలో నడుస్తున్న, లక్షల కోట్ల రిజర్వులున్న ఐడీబీఐ బ్యాంకును డిజిన్వెస్ట్ మెంట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం దుర్మార్గమని ఎల్ఐసీ, బ్యాంకింగ్, ఆర్ఆర్‌బీ, ఐడీబీఐ యూనియన్ల నాయకులు రవిబాబు, ధర్మరాజు, పెన్సినార్ అసోసియేషన్ నుంచి ప్రభాకర్‌రావు, శాంతమూర్తి, నరసప్పరావు అన్నారు. సోమవారం స్థానిక ఎల్ఐసీ డివిజనల్ కార్యాలయం ఎదుట ఎల్ఐసీ యూనియన్ అధ్యక్షురాలు లతా ఆధ్వర్యంలో ఐడీబీఐ బ్యాంకు ఉద్యోగుల, అధికారుల దేశవ్యాప్త సమ్మెకు సంఘీభావ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 2,100 బ్యాంకు శాఖలో, 4 లక్షల కోట్ల రిజర్వు నిధులతో ఐడీబీఐ పనిచేస్తుందన్నారు. పదేళ్ల క్రితం నష్టాల్లో ఉన్న ఐడీబీఐని ఎల్ఐసీ కొని దానిని లాభాల బాటలోకి తీసుకొచ్చిందన్నారు. గత మూడు సంవత్సరాల్లో పది వేల కోట్ల లాభాలు సాధించిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే 7026 కోట్ల నిర్వహణ లాభాల్ని 209 కోట్ల నికర లాభాన్ని ఐడీబీఐ సాధించిందన్నారు. ఒంత గొప్పగా పనిచేస్తున్న ఐడీబీఐని డిసిన్వెస్ట్ చేయాలనుకోవడం, ప్రయివేట్, విదేశీ కంపెనలకు ఊడిగం చేయడమేనని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆలోచనను విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నంజుండేశ్వర్, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిలేకుండా కరిసిన వర్షం - రైతులు హర్షం

**పగిడ్యాల, ఆగష్టు 11, ప్రభాతవార్త :**
బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల నంద్యాల జిల్లా పగిడ్యాల మండలంలో ఆదివారం రాత్రి నుండి సోమవారం తెల్లవారు ఝాము వరకు ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షానికి రైతులు సంతోషంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. పగిడ్యాలలో 46.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. వర్షాకాలం అయినప్పటికీ వేసవిని తలపించే ఎండలకు పగిడ్యాల మండలంలోని వివిధగ్రామాలలో వ్యవసాయ బావులకింద సాగుచేసిన మొక్కజొన్న పంట వాడిపోవడంతో రైతులు ఆందోళన చెందారు. అయితే ఎట్టకేలకు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల ఎడతెరిపిలేకుండా వర్షం కురవడంతో వాడిపోయిన దశలో ఉన్న మొక్కజొన్న మళ్లీతేరుకోవడంతో రైతులకు కొద్దిపాటి ఊరటలభించింది. వర్షం పడనిచో సాగుచేసిన పంటపొలాలు ఎండిపోతే ఆర్థిక ఇబ్బందులకు గురికావలసి వచ్చేదనీ రైతులు తెలిపారు. వర్షం పడటంతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరిందనీ పలువురు రైతులు తెలిపారు.


## శ్రీ భ్రమరాంబా మల్లికార్జునస్వామివార్ల దేవస్థానము

శ్రీశైలం - 518101, నంద్యాల జిల్లా.

SRISAILA

### బహిరంగవేలం ప్రకటన

ఆర్.సి.నెం. సి2/5628/2023, తేది. 01.08.2025

శ్రీశైల దేవస్థానం హక్కు భుక్తములలోని ఈ క్రింద తెలిపిన ఐటములకు లీజుహక్కులు మంజూరు కొరకు తేది:26.08.2025న ఉదయం గం.11-00ల నుండి పరిపాలన భవనము నందు బహిరంగవేలం నిర్వహించబడును.

| క్ర. సం. | వివరములు | షాపులు | కొలతలు | మొత్తం | లీజు కాలము | ధరావత్తు రూ. | Upset price per month |
|---|---|---|---|---|---|---|---|
| 1 | శ్రీ సిద్ధరామప్ప షాపింగ్ కాంప్లెక్స్ గ్రౌండ్ ఫ్లోర్ | 22,37,80, 81 & 82 (5 షాపులు) | 10×10 | 5 | స్వాధీన పరచిన తేది నాటి నుండి మూడు సంవత్సరములు కాల పరిమితికి | 1,00,000/- DD, మూడు పోస్టు దేటెడ్ చెక్కులు మరియు ఏదైనా గుర్తింపు కార్డు | 8,000/- |
| 2 | శ్రీ సిద్ధరామప్ప షాపింగ్ కాంప్లెక్స్ మొదటి అంతస్తు | 2,3,4,6,7,8, 10,11,17,18, 19,20,21,22, 23,24,25,26, 27,28,29,30, 31,32,33,34, 35,36,37,38, 39,40,41,42, 43,44,51,52, 53,54,55,56, 57,58,59,60, 61,62,63,64, 65,66,67,68, 69,70,71,72, 73,74,75,76, 77,78,79,80, 81,82,83,84, 86,87,88,89, 90,91,92,93, 94,95,96,97, 98,99 & 100 (85 షాపులు) | 10×10<br>12×10<br>12×19<br>12×19.6<br>12×20.6<br>9.9×17<br>9.9×19<br>9.9×19.6<br>9.9×20.6 | 33<br>4<br>2<br>2<br>1<br>2<br>22<br>14<br>5 | | | 5,000/- |
| | | మొత్తం షాపులు | | 90 | | | |

ఆసక్తి గల వారు శ్రీయుత కార్యనిర్వహణాధికారి, శ్రీశైల దేవస్థానం పేరున ధరావత్తుగా డి.డి. 3 పోస్టు దేటెడ్ చెక్కులు మరియు గుర్తింపు కార్డు సమర్పించి పాల్గొనవచ్చును.

ఇతర వివరముల కొరకు దేవస్థానం కార్యాలయ పనివేళలలో సెల్: 8801192939, 9441096182 & 6300576000కు సంప్రదించి తెలుసుకొనవచ్చును.

సం/- శ్రీ యం. శ్రీనివాసరావు,
స్పెషల్ గ్రేడ్ డిప్యూటి కలెక్టర్ & కార్యనిర్వహణాధికారి.

# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

: పి.జి.ఆర్.ఎస్ వచ్చిన అర్జీలను గడవు లోపు పరిష్కారం అయ్యేటట్టు చర్యలు తీసుకోండి.
: ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్

**ఆదోని ఆగస్టు 11 ప్రభాతవార్త :**
పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జిదారులను సంతృప్తిపరిచేలా చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్ లో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు.మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువు లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడాలన్నారు. మండలాల నుంచి వచ్చిన సమస్యలు 1.ఆదోని మండలం మిరపాపురం గ్రామానికి చెందిన నాగేంద్రప్ప సంబంధించి సర్వే నంబర్ 4 నందు 7.59 పైకి 2.43 ఎకరాల భూమి కొనగోల ద్వారా సంక్రమించినది. ప్రస్తుతం సదర భూమి ఆన్లైన్ నందు నమోదు కాలేదు, దయతో విచారణ చేసి నా యొక్క భూమిని ఆన్లైన్ నందు నమోదు చేయాలని అర్జీ సమర్పించుకున్నారు. 2. నందవరం మండలం పొనకలదిన్నె గ్రామానికి చెందిన శ్రీనివాసులకు సంబంధించి సర్వేనెంబర్ 181/5 నందు 1.69 ఎకరాల భూమి ఉండగా, సదరు భూమిని రీ సర్వే చేసిన అనంతరం 1.27 మాత్రమే చూపిస్తుందని, దయతో విచారణ చేసి మిగిలిన 42 సెంట్లు భూమిను ఆన్లైన్ నందు నమోదు చేయాలని అర్జీ సమర్పించుకున్నారు. 3. నందవరం మండలం రాయచోటి గ్రామానికి చెందిన సాగర్ సంబంధించి సర్వేనెంబర్ 150 బి నందు 0.85 సెంట్ల భూమి ఉండగా సదరు భూమిని సర్వే చేసి హద్దులు చూపవలసినదిగా అర్జీ సమర్పించుకున్నారు. 4. కౌతాళ మండలం సులకేరి గ్రామానికి చెందిన భీమనకు సంబంధించి సర్వే నంబర్ 24 ఏ 24 బి1 నందు 3.74 ఎకరాల భూమి ఉన్నది. సదర భూమి రీసర్వే జరిగిన అనంతరం 3.54 ఎకరాల మాత్రమే ఆన్లైన్ లో చూపిస్తున్నది. మిగిలిన 0.17 చెట్ల



భూమిని కూడా విచారణ చేసి ఆన్లైన్ నందు నమోదు చేయాలని అర్జీ సమర్పించుకున్నారు. 5.ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన లలిత కళ (వయసు 42), ఎస్సీ కమ్యూనిటీకి చెందిన దివ్యాంగురాలు, విద్యార్హతగా బీకాం. బిఈడి వరకు అభ్యసించారు. తాను జీవనోపాధి కోసం సరైన అవకాశాన్ని పొందాలని కోరుతూ ప్రభుత్వంలో లేదా సంబంధిత శాఖలో ఏదైనా తగిన ఉద్యోగం కల్పించవలసిందిగా అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయపు డిఎల్పిఓ తిమ్మక్క, డి ఎల్ డి వో బాలకృష్ణారెడ్డి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, శ్రీనివాసరాజు, ఆదోని డివిజన్ వ్యవసాయశాఖ అధికారులు బాల వర్ధి రాజు, ఆర్టీవో పరిపాలన అధికారి రమాదేవి, ఉప తహశీల్దారు బాబు, పౌర సరఫరాల శాఖ ఉప తహశీల్దారు రుద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 20వ జాతీయ నులిపురుగుల నివారణ డిఎంహెచ్వో డాక్టర్ పి.శాంతికళ

**కర్నూల్ హాస్పిటల్ ఆగస్టు 11 ప్రభాతవార్త :**
11 12. వ తేదీన జరుగనున్న 20 వ విడత జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమమునకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ . పి.శాంతికళ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లల్లో మరియు బాల బాలికల్లో పౌష్టికాహార లోపం , రక్తహీనతకు కారణమయ్యే నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతున్నదని తెలిపారు, పిల్లల్లో మలవిసర్జన తరువాత చేతులను శుభ్రంగా కడుక్కోకపోవడము వల్ల ,అలాగే కలుషిత ఆహారము తీసుకోవడము వలన కడుపులోని పేగుల్లో నులిపురుగులు వృద్ధి చెందుతాయి, దీంతో నీరసపడిపోతుంటారు, ఏకాగ్రత లోపించడము,చదువుపై దృష్టి పెట్టలేక పోవడము , రక్తహీనత, పోషకాహర లోపం వంటి అనారోగ్య సమస్యలు తలెత్తి పిల్లల మానసిక,శారీరక పెరుగుదలపై ప్రభావం చూపుతాయని తెలిపారు,అలాగే నులిపురుగులు సోకిన పిల్లలు బహిరంగంగా మలవిసర్జన చేసినప్పుడు నేల కలుషిత మవుతుంది, ఆ




కలుషిత నేలపై ఆడుకున్న పిల్లల శరీరంలోకి నులిపురుగులు చేరి గుడ్లు ఉత్పత్తి చేసి పేగుల నుంచి పోషకాలను గ్రహించి శరీరంలో నులిపురుగులు అభివృద్ధి చెందుతాయని తద్వారా అనారోగ్యానికి కారణమవుతాయని తెలిపారు. నులిపురుగుల సంక్రమణ వ్యాప్తిని అడ్డుకట్ట వేయాలంటే చేతిగోర్లను శుభ్రంగా ఉంచుకోవాలి,పరిశుభ్రమైన నీటినే త్రాగాలి, ఆహారంపై మూతలు ఉంచాలి,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. . శ్రీ రామనాథ రావు డిప్యూటీ డైరెక్టర్ , ( జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమము స్టేట్ నోడల్ ఆఫీసర్ ) మాట్లాడుతూ 1 నుంచి 19 సంవత్స రముల మధ్య వయస్సు న్న బాల బాలికలకు కర్నూలు జిల్లాలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలు,స్కూల్స్ , అంగన్వాడి కేంద్రాలలో మరియు వసతి గృహాలలో ఈ అల్బెండజోల్ మాత్రలను వేయనున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమము వైద్య ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు,ఆశా కార్యకర్తలు,అంగన్వాడి కార్యకర్తలు సమన్వయముతో 100 శాతం విజయవంతం చేయాలనీ పిలిపునిచ్చారు. ఏదేని కారణం చేత 12. న మాత్రలు అందని పిల్లలకు 20.వ తేదీన మాప్ అప్ డే రోజు మాత్రలను పంపిణీ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమము లో ఆర్.బి.ఎస్.కె పి ఓ డాక్టర్ మహేశ్వర్ ప్రసాద్ , డి పి ఎం ఓ డాక్టర్ ఉమా , డిసి ఎన్టీఆర్ వైద్యసేవ డాక్టర్ భాస్కర్ రెడ్డి , డిపిఓ జిల్లా అందత్వ నివారణ కార్యక్రమం డాక్టర్ సంధ్య రెడ్డి , మలేరియా అధికారి నూకరాజు, డెమో శ్రీనివాసులు శెట్టి డి పి ఓ విజయరాజు , డిప్యూటీ డెమో చంద్ర శేఖర్ డి ఈ ఐ సి మేనేజర్ ఇర్ఫాన్,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పద్మావతి పాల్గొన్నారు,

# చిన్నతనం నుండే యోగా.. సాధన చేయండి



**కర్నూలు విద్య, ఆగష్టు 11, ప్రభాతవార్తః**
విద్యార్థులు తమ చిన్నతనం యోగా అభ్యసించాలని తద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్‌పాల్ అన్నారు. సోమవారం కర్నూలు యోగా సంఘం ఆధ్వర్యంలో అవుట్‌డోర్ స్టేడియం నందు జిల్లా స్థాయి యోగా పోటీలను జిల్లా సంఘం అధ్యక్షులు అవినాష్‌శెట్టి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా డిఈవో శామ్యూల్‌పాల్ ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడుతూ విద్యార్థులు దినచర్యలో యోగాసాధన భాగం కావాలని దీని వల్ల సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉంటారన్నారు. అనంతరం టోర్నమెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభకనబరిచిన క్రీడాకారులను సెప్టెంబర్ మొదటి వారంలో ద్వారక తిరుమలలో జరుగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోటీలకు 350 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సంఘం కార్యదర్శి మునిస్వామి, ఒలంపిక్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి సునీల్‌కుమార్ జిల్లాయోగ సంఘం సభ్యులకు లోకేష్ ఈశ్వర్‌నాయుడు, లలన ప్రియ విశ్వతేజ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడానికి అధికారులు కృషిచేయాలి

– ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



**కొత్తపల్లె, ఆగష్టు 11, ప్రభాతవార్తః**
మండలస్థాయి అధికారులు ప్రజా సమస్యలు పరిష్కరించెందుకు కృషిచేయాలని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అధికారులకు సూచించారు. ఆయన సోమవారం మండల కేంద్రమైన కొత్తపల్లె తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యాలయంలో పాల్గొన్నారు. ముందుగా ప్రజల నుంచి వస్తున్న సమస్యల గురించి స్థానిక అధికారులను,ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టాకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి మండలంలో ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామంలో ఉన్న ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడకుడదన్న సంకల్పంతో ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం ద్వారా సమస్యలను సత్వరమే పరిష్కారం చూపాలన్నారు. ప్రజల నుంచి సమస్యలపై వస్తున్న ఆర్జీల పట్ల నిర్లక్ష్యం చేయరాదన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులదే అన్నారు. సమస్య పరిష్కారం కాలేదని ప్రజల తన దృష్టికి రాకుండా చేయాలని అధికారులకు సూచించారు. మండలంలో ఎక్కువగా రైతులు భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని రెవిన్యూ అధికారులు సమస్యలేకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ ఉమరాణి, ఇంచార్జీ అల్లం బాష, డిప్యూటి తహశీల్దార్ పెద్దన్న, ఏపీఎం పుల్లయ్య, ఏపీవో విమలమ్మ మండలంలోని పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

# తల్లిని హత్య చేసిన కుమారుడు అరెస్ట్

– మద్యం కోసం డబ్బులు ఇవ్వలేదని దారుణం




**కర్నూలు, హాస్పిటల్ ఆగస్టు 11: ప్రభాతవార్త :**
కర్నూలు పట్టణంలోని బుధవారపేటలో జరిగిన హత్య ఘటన స్థానికంగా కలకలం రేపింది. తన తల్లి మద్యం కోసం డబ్బులు ఇవ్వలేదని కోపంతో కుమారుడు ఊపిరి ఆడకుండా చేసి హతమార్చిన ఘటన వెలుగులోకి వచ్చింది.పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, ముద్దాయి రుద్రాక్షల జమ్మన్న (వంట మాస్టర్) 08 ఆగస్టు తెల్లవారుజామున 3.30 గంటలకు ఇంటి నెం. 46/199డి1లో తన తల్లి రుద్రాక్షల ఎల్లమ్మ (70) నోరు, ముక్కు మూసి ఊపిరి ఆడకుండా చంపాడు. ఈ విషయమై వచ్చిన ఫిర్యాదు మేరకు కర్నూలు III టౌన్ పోలీస్ స్టేషన్‌లో డ్రి. వ్ని.355/2025, గ్సీ.103(1) బీఎన్ఎస్ ప్రకారం కేసు నమోదు చేశారు.ముద్దాయి కోసం పోలీసులు గాలింపు చేపట్టగా, 11 ఆగస్టు మధ్యాహ్నం 12 గంటలకు వీఆర్ఓ దినేష్ ద్వారా స్టేషన్‌కు హాజరైన జమ్మన్నను సీఐ పి. శేషయ్య అరెస్ట్ చేసి, రిమాండ్‌కు కోర్టుకు తరలించారు.

# శ్రీ కొండల రాయుడికి తేళ్లతో విశేషంగా పూజలు

– తేళ్ల కోసం పోటీ పడ్డ భక్తులు

**కోడుమూరు,ఆగష్టు 11, ప్రభాతవార్త ః**
శ్రావణమాసోత్స వాల భాగంగా మూడవ సోమవారం పట్టణ శివారులో కొండపైన వెలసిన శ్రీ కొండల రాయుడుకి భక్తులు తేళ్లతో విశేషంగా పూజలు గావించారు. ఎప్పటిల్లాగా ఈ ఏడాది కూడా తేళ్ల కోసం భక్తులు పోటీ పడ్డారు. కొండపైన రాళ్ల కింద ఉన్న తేళ్లను చేత్తో పట్టుకొని వాటిని స్వామి సన్నిధిలో ఉంచి పూజా కార్యక్రమాలను విరివిగా గావించారు. తేళ్ల కోసం పెద్దలు,మహిళలతో పాటు చిన్నారుల సైతం వెతుకులాడారు. రాళ్ల కింద ఉన్న తేళ్లను చేత్తో పట్టుకొని వాటితో సరదాలు చేసుకున్నారు. ఈ మాసోత్స వాల సమయంలో ఇక్కడ పట్టుకున్న ఏ తేళ్ల కూడా కుట్టవని విషయం భక్తులకంతా తెలుసు.



అందుకే వాటిని పట్టుకునేందుకు ఏ మాత్రం భయం లేకుండా ఎంతో ఉత్సాహం చూపారు. మరి కొంత మంచి తేళ్లను స్వామి సన్నిధిలో ఉంచి తమ కోర్కెలను తీర్చాలని మొక్కుబడులతో సాంప్రదాయం బద్ధంగా పూజా కార్యక్రమాలను నిర్వహించుకున్నారు. ఈ వేడుకలల్లో పలువురు ముస్లీం సోదరులు,మహిళలు పాల్గొంటూ తేళ్ల పండుగ ఉత్స వాలను తిలకించడం విశేషం. ఈ ఉత్స వాలను తిలకించేందుకు పట్టణంలో భారీ స్థాయిలో భక్తులు శ్రీ కొండల రాయుడు సన్నిధికి భారీగా భక్తులు చేరుకొని భక్తి శ్రద్ధలతో పూజలు గావించారు. ఎంతో కాలం నుంచి ఇక్కడ వెలసిన శ్రీ కొండల రాయుడుకు తేళ్లతో పూజలు గావించడం వారి ఆచారాలను అందరిని ఆకర్షిస్తున్నాయి. స్వామి సన్నిధికి వచ్చే భక్తులకు ఆలయ ధర్మకర్త రామ మనోహరరెడ్డి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఆర్.ఐ అశోక్,విఆర్వో ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణతా అభియాన్‌లో జిల్లాకు బంగారు పతకం..

: ఇదే స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కృషిచేయాలి : జిల్లా కలెక్టర్

**కర్నూలు, ఆగష్టు 11, ప్రభాతవార్త :**
సంపూర్ణతా అభియాన్ కింద కర్నూలు జిల్లాకు బంగారు పతకాన్ని నీతి ఆయోగ్ ప్రకటించిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో సంపూర్ణతా అభియాన్ సమ్మాన్ సమారోహ్ కార్యక్రమాన్ని నిర్వహించారు..సంపూర్ణతా అభియాన్ పథకం లో భాగంగా సందర్భంగా మద్దికెర,చిప్పగిరి, హోళగుంద మండలాల్లో నిర్దేశించిన 6 సూచికల్లో వంద శాతం ప్రగతి సాధించిన నేపథ్యంలో నీతి ఆయోగ్ కర్నూలు జిల్లాకు బంగారు పతకం ప్రకటించింది..ఇందుకు కృషి చేసిన అధికారులను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ బి.టి.నాయుడు సన్మానించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో వెనుకబడిన 500 బ్లాకులను కేంద్ర ప్రభుత్వము నీతి ఆయోగ్ ద్వారా ఆస్పిరేషనల్ బ్లాకులుగా ఎంపిక చేసిందన్నారు అందులో కర్నూలు జిల్లాలోని మద్దికెర,చిప్పగిరి, హోళగుంద మండలాలు యాస్పిరేషనల్ బ్లాకులుగా ఎంపికయ్యాయన్నారు.. ఈ మండలాల్లో నిర్దేశించిన 40 సూచికల్లో అభివృద్ధి చేయడం జరిగిందని, ఇందుకోసం ఒక యాప్ డెవలప్ చేసి, ఎప్పటికప్పుడు వివరాలను అప్లోడ్ చేసి నీతి అయోగ్ కు పంపించామని కలెక్టర్ తెలిపారు.. తత్ఫలితంగా చిప్పగిరి చిప్పగిరి మండలం సౌత్ జోన్ లో ఒకటవ ర్యాంకు, మద్దికర మండలం మూడవ ర్యాంకు సాధించి అవార్డులు పొందాయన్నారు.. ఈ అవార్డుల ద్వారా చిప్పగిరి మండలానికి ఒకటిన్నర కోటి, మద్దికె ర మండలానికి కోటి రూపాయల మొత్తాన్ని నీతి ఆయోగ్ ప్రకటించిందన్నారు.. ఈ నిధుల ద్వారా ఆయా మండలాల్లో అభివృద్ధి పనులు చేపట్టామని కలెక్టర్ వివరించారు. యాప్ ద్వారా రక్తహీనత, తక్కువ బరువు ఉన్న పిల్లలు తదితర




అంశాలను సవివరంగా, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసేందుకు వీలవుతుందని, అధికారులు ఈ పద్ధతిలో సూచికల పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ సంపూర్ణతా అభియాన్ పథకం కింద జిల్లాకు బంగారు పథకాన్ని సాధించి పెట్టినందుకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారిని, జిల్లా అధికారులను అభినందించారు. కార్యక్రమంలో జెడ్పి సీఈఓ నాసర రెడ్డి సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, హౌసింగ్ పీడీ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో.. బ్రిడ్జినిర్మాణానికి అదేశాలు

**ఆళ్లగడ్డ, ఆగష్టు 11, ప్రభాతవార్తః**
ఆళ్లగడ్డ మండల పరిధిలోని జి జంబులదిన్నె గ్రామంలోశనివారం ఒక యువకుడు నదిలో పడి ప్రమాదవశాత్తు మరణించగా ఆదివారం అంత్య క్రియలకు బంధువులు గ్రామ ప్రజలు చాల ఇబ్బందులు పడ్డారు. సోమవారం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ జి



జంబులదిన్నె గ్రామాన్ని దర్శించి స్మశానవాటికకు దారిని పరిశీలించి సంబంధిత అధికారులతో దారి బ్రిడ్జిలకు ఎస్టిమేషన్ వేయించారు. సుమారు రూ.40 లక్షలతో వర్కుపూర్తి అవుతుందని పిఆర్‌డిఈ వెంకటరెడ్డి ఎమ్మెల్యేకు వివరించారు. వెంటనే ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాతో చరవాణిలో మాట్లాడి స్మశాన వాటికకు వెళ్లెందుకు సీసీ రోడ్డు, అప్రోచ్‌రోడ్డు, బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. వకుల నదిలో నీరు తగ్గిన వెంటనే వర్కుప్రారంభం అయ్యేవిధంగా ప్రభుత్వానికి ఎస్టిమేషన్ వర్కులను సంబందించిన వినతులను పంపాలని అధికారులనుఅదేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# అహోభద్ర.. శ్రీ వీరభద్ర..!

- పెద్దహ్యాటలో ఘనంగా శ్రీ వీరభద్రేశ్వరస్వామి నందికోలు ఉత్సవం
- ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తజనం
- శ్రీ వీరభద్రేశ్వరస్వామివారిని దర్శించుకున్న ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి





**ఆలూరు,/హోళగుంద, ఆగస్టు 11, ప్రభాతవార్త;**
ఆలూరు నియోజకవర్గంలోని హోళగుంద మండలం పెద్దహ్యాట గ్రామంలో వెలిసిన శ్రీ వీరభద్రేశ్వరస్వామి నందికోలు ఉత్సవం సోమవారం అశేష భక్తజనుల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ నిర్వాహకులు, వేద పండితులు రాచయ్యస్వామి, పంపయ్యస్వామిల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నుంచే శ్రీ వీరభద్రేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోళగుంద మండలంలోని వందవాగిలి, ఎల్లార్తి, నెరణికి, హోళగుంద, హెబ్బటం, చిన్నహ్యాట, బిజిహల్లి తదితర చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఆదివారం రాత్రంతా భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి యేడాది శ్రావణమాసం మూడో సోమవారం ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. సోమవారం తెల్లవారుజామున శ్రీ వీరభద్రేశ్వరస్వామి వేషధారణతో గ్రామ పురవీధులగుండా ఊరి చివరి వద్దనున్న బావి వద్ద గంగామాతకు పూజ నిర్వహించి అక్కడి నుంచి మేళతాళాలతో శ్రీ వీరభద్రేశ్వరస్వామి (కాశయ్య) వేషధారణతో అహోభద్ర... శ్రీ వీరభద్ర అంటూ వీరభద్రేశ్వరస్వామి ప్రవచనాలు చెబుతూ భక్తులకు శాస్త్రాలు గుచ్చుతూ తదితర కార్యక్రమాలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. స్వామివారికి ఆలయంలో రుద్రాభిషేకం పూజలు నిర్వహించి, స్వామివారికి నైవేద్యం సమర్పించి భక్తులు తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. గ్రామపెద్దలు మాట్లాడూత గత 20 యేళ్ల నుంచి గ్రామంలో ఈ కార్యక్రమం ఎంతో భక్తిశ్రద్ధలతో, రమణీయంగా జరపడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ యేడాది రైతన్నలు తమ పొలాల్లో వేసుకున్న పాడి పంటలు సంవృద్ధిగా పండి సకాలంలో వర్షాలు కురవాలని ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి ఆంధ్రా భక్తులే గాక కర్ణాటక



రాష్ట్రంలోని శిరుగుప్ప, బళ్లారి, రాయచూరు తదితర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు.

**– శ్రీ వీరభద్రేశ్వరస్వామి వారి సన్నిధిలో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి**
పెద్దహ్యాట గ్రామంలో వెలిసిన శ్రీ వీరభద్రేశ్వరస్వామి వారిని సోమవారం ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆయనకు ఆలయ నిర్వాహకులు, గ్రామపెద్దలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ వీరభద్రేశ్వరస్వామి వారి ఆశీస్సులు అందరికీ కలగాలని, రైతులు, అన్నివర్గాల ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని మొక్కుకున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# మాజీ డిప్యూటీ సిఎం కెఇ క్రిష్ణమూర్తిని కలిసిన జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి

– జిల్లా అధ్యక్షులతో కుడా ఛైర్మెన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు

**వెల్దుర్తి, ఆగస్టు11, ప్రభాతవార్త**
మాజీ డిప్యూటీ సిఎం కెఇ క్రిష్ణమూర్తిని సోమవారం కర్నూలులోని స్వగృహంలో కర్నూలు జిల్లా తెదేపా అధ్యక్షులు పి.తిక్కారెడ్డి,కుడా ఛైర్మెన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు,పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు,జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.పూలబోకెను అందించారు.వివిధ సమస్యలపై మాజీ డిప్యూటీ సిఎం కెఇ క్రిష్ణమూర్తితో వారు చర్చించారు.

# బుడ్డా కుటుంబాని నమ్ముకున్న నాయకులకే నామినేటేడ్ పదవులు

: 30ఏళ్లుగా రాజకీయంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి వెంటా నడిచాను
: నేడు మొదటిసారిగా ఆత్మకూరు వ్యవసాయశాఖ పరపతి సంఘం ఛైర్మన్‌గా పెద్దపీఠ

**ఆత్మకూరు, ఆగష్టు11, ప్రభాతవార్త:**



టిడిపి పార్టీలో యూత్ లీడరుగా రాజకీయంలోకి అడుగు పెట్టి శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో నేడు ఆత్మకూరు పట్టణంలో మైనార్టీలకు రాజకీయంగా పెద్దపీఠ వేశారు. అని చెప్పడానికి ఇదే ఒక నిదర్శనం. 30 సంవత్సరాలుగా టిడిపి పార్టీలో ఎన్నలేని సేవలు అందించి బుడ్డా కుటుంబం వెంటనే రాజకీయం చేసినందుకు నమ్ముకున్న నాయకులకు తప్పనిసరిగ్గా నామినేటేడ్ పదవులో అవకాశం వస్తుందని ఆత్మకూరు వ్యవసాయశాఖ పరపతి సంఘం నూతన ఛైర్మన్ ఆత్మకూరు షాబుద్దీన్ సోమవారం ప్రభాతవార్తతో ప్రత్యేకించి మాట్లాడారు.. 1998 నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి వార్డు ఇంచార్జీ, బూత్ కన్వీనరు మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు, నియోజకవర్గం మైనార్టీ సెల్ నాయకులుగా, మండల మైనార్టీ సెల్ నాయకులుగా పనిచేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం టిడిపి పార్టీలో శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో పార్టీలో కొనసాగుతున్నానని తెలిపారు. రాజకీయంలో ఓపిక, సహనం, కష్ట సుఖాలను ఎదుర్కొనప్పుడే మంచి అవకాశాలు వస్తాయని అన్నారు. పార్టీ కోసం తెలుగు దేశం జెండా మోసిన ప్రతి కార్యకర్తకు ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశీస్సులు ఉంటాయని తెలియజేశారు. అన్నం పెట్టే రైతన్న దేశానికే రాజు చేయాలనే ఆశయం ఉన్న రాజకీయ నాయకులో అన్నదాతకు అని విదాలుగా అండగా నిలిచే పదవి ఇవ్వడం మంచి శుభపరిణామని అన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి నామినేటేడ్ పదవులు వరించడం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశీస్సులు ఉన్న ప్రతి నాయకుడికి, కార్యకర్తకు పార్టీలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని తెలిపారు. అన్నదాతలకు అండగా ఉంటూ ఛైర్మన్ పీఠం ఇచ్చిన నాకు శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు విద్యాశాఖ, ఐటి మంత్రి టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు పార్టీ పెద్దలకు పేరు పేరున వ్యవసాయ పరపతి సంఘం నూతన ఛైర్మన్ ఆత్మకూరు షాబుద్దీన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మెగా డీఎస్సీ ఫలితాలు వచ్చాయి

: అధికారిక వెబ్సైట్ నుంచి స్కోర్ కార్డు డౌన్లోడ్
: సర్వర్ డౌన్ కావడంతో అభ్యర్థుల ఆపసోపాలు

**కర్నూలు ఆగస్టు 11 ప్రభాతవార్త:**
ఏపీ మెగా డీఎస్సీ ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను అధికారిక వెబ్సైట్లో అందుబాటులో ఉంచినట్లు మెగా డీఎస్సీ కన్వీనర్ ఎం.వి. కృష్ణారెడ్డి ఓ ప్రకటనలో వెల్లడించారు. కర్నూలు జిల్లాకు అధిక సంఖ్యలో పోస్టులు కేటాయించడంతో వేల సంఖ్యలో అభ్యర్థులు ఈ పరీక్షలు రాశారు. అంతేకాక ఆగస్టు 15వ తేదీ లోపు ఉద్యోగాల్లో చేరవచ్చు అనే చర్చ ఆధారంగా అభ్యర్థులు ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు. అదే క్రమంలో సోమవారం రాత్రి ఫలితాలు విడుదలయ్యాయి. ఒక్కసారిగా అభ్యర్థులు ఆన్లైన్ లో తమ ఫలితాలు సరిచూసుకొనేందుకు ప్రయత్నించారు. దీంతో సర్వర్లు హ్యాంగ్ అయ్యాయి. చాలామంది అభ్యర్థులు రాత్రంతా ఆన్లైన్ లో తన డీఎస్సీ ఫలితాల కోసం పరిశీలిస్తూనే ఉన్నారు. అభ్యర్థులు తమ వ్యక్తిగత లాగిన్లోకి వెళ్లి స్కోరు కార్డు డౌన్లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థులు తొలుత క్యాండిడేట్ లాగిన్లోకి వెళ్లాలి. అక్కడ తమ హాల్టికెట్ నంబర్, పాస్వర్డ్ ఎంటర్ చేస్తే.. ఖిసర్వీసెస్ఖి అని వస్తుంది. అక్కడ ఏపీ డీఎస్సీ ఫలితాలను సెలక్ట్ చేసుకుంటే స్కోరు కార్డు అందుబాటులోకి వస్తుంది. అందులో అభ్యర్థులు రాసిన మొత్తం పేపర్లు, సాధించిన మార్కులు, టెట్ మార్కులను పేర్కొంటూ క్వాలిఫైడ్/నాన్ క్వాలిఫైడ్ అనే వివరాలు ఉంటాయి. అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించి సవరించిన తుది కీ ఆధారంగా నార్మలైజేషన్ ప్రక్రియ ద్వారా రూపొందించిన డీఎస్సీ తుది ఫలితాలను విడుదల చేసినట్లు మెగా డీఎస్సీ కన్వీనర్ కృష్ణారెడ్డి తెలిపారు. "అభ్యర్థులు పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్సైట్ ద్వారా తుది ఫలితాలు, స్కోర్ కార్డులను పొందొచ్చు. టెట్ వివరాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే అధికారిక వెబ్సైట్లో హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేయడం ద్వారా తమకు తామే టెట్ వివరాలు సరిచేసుకోవడానికి అవకాశం ఇచ్చాం. ఈ అవకాశం రెండు రోజులు (ఆగస్టు 13వరకు) మాత్రమే అందుబాటులో ఉంటుంది" అని కృష్ణారెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నియామకానికి మెగా డీఎస్సీ నిర్వహించింది. మొత్తంగా 3,36,307 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాది జూన్ 6 నుంచి జులై 2 వరకు 23 రోజుల పాటు పరీక్షలు నిర్వహించారు. ఏపీతో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశాల్లోనూ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి రెండు సెషన్లలో ఈ ఈ పరీక్షలు నిర్వహించారు.